జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 317 | హైదరాబాద్, సెప్టెంబరు 07 మంగళవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



## 'మెట్రో' ప్రయాణికులకు గుడ్ న్యూస్..

హైదరాబాద్ సిటీ ప్రజాపాలన ప్రతినిధి:: మెట్రోరైలు రాకపోకల సమయాన్ని మరికొంత పొడిగించారు. ఇప్పటివరకు ఉదయం 7.10 నుంచి రాత్రి 9.45 గంటల వరకు నడిచిన రైళ్లను అదనంగా మరో గంటన్నరపాటు పెంచారు. ఆయా కారిడార్లలో ఉదయం 7 గంటలకు బయలుదేరిన రైళ్లు రాత్రి 11.15 వరకు నిర్విరామంగా తిరగనున్నాయి. చివరి రైలు టర్మినల్ స్టేషన్ నుంచి రాత్రి 10.15 గంటలకు బయలుదేరి 11.15 వరకు చివరి స్టేషన్‌కు చేరుకుంటుందని మెట్రో అధికారులు తెలిపారు. పెంచిన వేళలు సోమవారం నుంచి అమలుకానున్నాయని పేర్కొన్నారు.

# నితిన్ గడ్కరీతో కేసీఆర్ భేటీ



ఢిల్లీ,సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: సీఎం కేసీఆర్ ఢిల్లీలో బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ పర్యటనలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల విస్తరణ, కొత్త ప్రతిపాదనలు కేసీఆర్ సమర్పించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్-కల్వకుర్తి మధ్య జాతీయ రహదారి నిర్మించాలని కోరారు. సీఆర్ఐఎఫ్ వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు తక్షణమే పరిష్కరించాలని, చౌటుప్పల్-సంగారెడ్డి సదరన్ ఎక్స్‌ప్రెస్ వే మంజూరు చేయాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం రహదారిని విస్తరించాల్సిన అవసరం ఎంతో ఉందని గడ్కరీ దృష్టికి కేసీఆర్ తెచ్చారు. రాష్ట్రంలో 1,138 కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉందని చెప్పారు.

అంతేకాకుండా రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గడ్కరీని కేసీఆర్ కోరారు.

# రూటు మార్చుకున్న వైఎస్ షర్మిల!

హైదరాబాద్, సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:నిరుద్యోగ దీక్షపై వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రూటు మార్చారు. రేపటి నుంచి యూనివర్సిటీల ముందు దీక్షలు చేయాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం పాలమూరు యూనివర్సిటీ ముందు నిరుద్యోగ దీక్ష చేయాలని నిర్ణయించారు. ఇక నుంచి ప్రతి మంగళవారం యూనివర్సిటీ ముందు ఆందోళనలు చేయాలని భావిస్తున్నారు. అయితే షర్మిల చేస్తున్న నిరుద్యోగ దీక్షకు ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ నిర్ణయం



తీసుకున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం నుంచి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను పరామర్శించి అక్కడే ప్రతి మంగళవారం నిరుద్యోగ దీక్షలు చేస్తున్నారు. ఇప్పటివరకు 12 కుటుంబాలను షర్మిల పరామర్శించారు. వరుసగా 8 చోట్ల ఉద్యోగ దీక్షలు చేశారు. అయితే ఆత్మహత్య చేసుకుంటున్న కుటుంబాలు దీక్షలపై విముఖత వ్యక్తం చేస్తున్నారు. రెండు చోట్ల కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసుకొని వెళ్లారు. మంచిర్యాల జిల్లా నిరిసేడులో ఓ నిరుద్యోగి కుటుంబం షర్మిలను రావొద్దని విజ్ఞప్తి చేసింది. ముందుగా అనుకున్నట్లు రాష్ట్రంలో ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకున్న 167 కుటుంబాలను షర్మిల పరామర్శించాలని అనుకున్నారు. అయితే ఆ సంకల్పానికి అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఇక నుంచి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఇబ్బంది పెట్టొద్దని షర్మిల భావించారు. దీంతో ఆమె రూటు మార్చుకున్నారు. ఇందులో బాగంగానే నేటి నుంచి నుంచి యూనివర్సిటీల ముందు ఆందోళనకు సిద్దమవుతున్నారు.

## గణేశ్ నిమజ్జనం తరువాత అసెంబ్లీ సెషన్ !

హైదరాబాద్, సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: గణేశ్ నిమజ్జనం తర్వాత అసెంబ్లీ సెషన్ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెల 26లోపు అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాల్సి ఉండడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. మార్చిలో నిర్వహించిన బడ్జెట్ సమావేశాలు అదే నెల 26న ముగిశాయి. సమావేశాలు వాయిదా వేసిన 6 నెలల్లోపు తిరిగి నిర్వహించాల్సి ఉంది. రాష్ట్రంలో కరోనా తీవ్రతను బట్టి సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సీఎం కేసీఆర్ ఢిల్లీ టూర్ నుంచి తిరిగొచ్చిన తర్వాత సమావేశాల తేదీలు ఖరారు చేస్తారని.. రెండు, మూడ్రోజుల పాటు సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని సమాచారం.

దళిత బంధుపై చర్చ..

దళిత బంధుపై అసెంబ్లీ, కౌన్సిల్ లో చర్చించనున్నట్టు తెలుస్తోంది. దళిత బంధు పథకాన్ని బడ్జెట్‌లోనే పెట్టినందున, దీనిపై సభలో తీర్మానం చేయాల్సిన అవసరం లేదని టీఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పథకం ఎందుకు పెట్టాల్సి వచ్చింది? ఎలా అమలు చేయబోతున్నామనేదానిపై అసెంబ్లీలో సీఎం క్లారిటీ ఇస్తారని చెప్తున్నారు. రాష్ట్ర హౌసింగ్ బోర్డు (అమెండ్?మెంట్), కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ వర్సిటీ (అమెండ్?మెంట్) ఆర్డినెన్స్ లను అసెంబ్లీ, కౌన్సిల్?లో ప్రవేశపెట్టి ఆమోదం పొందాల్సి ఉంది. కనీసం మూడు రోజులు అసెంబ్లీ, ఒక రోజు కౌన్సిల్ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ ప్రభుత్వ ఏర్పాటుకు ఐఎస్ఐ సహకారం..!



కాబూల్, సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఆఫ్ఘనిస్థాన్‌లో తమ యుద్ధం ముగిసిందని, అతి త్వరలో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తాలిబన్‌లు ప్రకటించారు. అయితే, ప్రభుత్వ ఏర్పాటులో తాలిబన్‌లు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ సలహాలు, సూచనలు, సహకారం తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఐఎస్ఐ సూచనల ప్రకారమే తాలిబన్‌లు వ్యవహరిస్తున్నట్లు తాజా పరిణామాలను బట్టి అర్థమవుతున్నది. ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే విషయమై తాలిబన్ ప్రతినిధులు పాకిస్థాన్ ఐఎస్ఐ చీఫ్ ఫైజ్ హమీద్‌తో భేటీ అయ్యారు. తాజాగా తమ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ ఐఎస్ఐ చీఫ్‌తో భేటీ అయినట్లు సాక్షాత్తూ తాలిబన్ ప్రతినిధులే ప్రకటించారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను పరిపుష్టం చేసుకోడానికి ఈ చర్చలు జరిగాయని తెలిపారు. అయితే ప్రభుత్వంలోకి ఎవరెవరిని తీసుకోవాలన్న విషయంలో తాలిబన్‌లు ఇప్పటికే ఓ స్పష్టమైన వైఖరితో ఉన్నప్పటికీ ఈ విషయాన్ని కూడా ఐఎస్ఐ చీఫ్‌తో చర్చించినట్లు తెలుస్తున్నది.

# ఈ వారంలో వరుసగా ఐదు రోజులు బ్యాంకులకు సెలవు

న్యూఢిల్లీ,సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఈ వారం మీకు బ్యాంకు పనులు ఏమైనా ఉన్నాయా..? ఆ బ్యాంకు పనులు కచ్చితంగా ఈ వారంలో పూర్తి చేయాల్సినవా..? వచ్చే వారానికి వాయిదాపడితే సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందా..? అయితే మీరు తప్పకుండా రేపే ఆ పనులను పూర్తిచేసుకోండి. ఎందుకంటే బుధవారం నుంచి ఆదివారం వరకు ఈ వారం బ్యాంకులకు వరుసగా సెలవులు ఉన్నాయి. సోమవారం ఎలాగూ పూర్తయ్యింది. ఇక మిగిలింది మంగళవారం ఒక్కటే. కాబట్టి గుర్తుపెట్టుకుని మరీ మీరు రేపే మీ బ్యాంకు వ్యవహారాలను చక్కబెట్టుకోండి.

ఏ రోజు ఎందుకు సెలవు..?

సెప్టెంబర్ 8న (బుధవారం) శ్రీమంత శంకరదేవ తిథి సందర్భంగా బ్యాంకులకు సెలవు. సెప్టెంబర్ 9న (గురువారం) తీజ్ పండుగ కాబట్టి బ్యాంకులు తెరచుకోవు. ఇక సెప్టెంబర్ 10న (శుక్రవారం) వినాయక చవితిని పురస్కరించుకుని బ్యాంకులకు హాలిడే. సెప్టెంబర్ 11న (శనివారం) రెండో శనివారం కాబట్టి బ్యాంకులకు సెలవు దినం. సెప్టెంబర్ 12న ఆదివారం కాబట్టి రెగ్యులర్ వీక్లీ హాలిడే. అంటే సెప్టెంబర్ 8 నుంచి 12 వరకు వరుసగా బ్యాంకులకు సెలవులే ఉన్నాయి.



కాగా, ఈ బ్యాంకు హాలిడేస్ అన్ని రాష్ట్రాలకు ఒకేలా వర్తించవు. పైన పేర్కొన్న పండుగలు అన్నీ జరుపుకునే రాష్ట్రాల్లో ఐదు రోజులు సెలవులు ఉంటాయి. కొన్ని రాష్ట్రాల్లో పై పండుగలు అన్నీ ముఖ్యమైనవి కావు. అలాంటి రాష్ట్రాల్లో ఏ పండుగ అయితే జరుపుకోరో ఆ రోజు ఆ రాష్ట్రంలో బ్యాంకులు పనిచేస్తాయి.

# హైదరాబాద్‌కు రెడ్ అలర్ట్..

## 8 గంటల పాటు భారీ వర్షం..!



హైదరాబాద్,సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ నగరానికి భారీ వర్ష సూచన. మరో గంటలో భారీ వర్షం పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారులు కూడా అప్రమత్తమయ్యారు. విరామం లేకుండా 6 నుంచి 8 గంటల పాటు వర్షం పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రజలు ఇండ్లలోనే ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. సహాయం కోసం 040 – 2955 5500 నంబర్‌ను సంప్రదించాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు.



స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# మహిళల కోసం మోడీ రైస్

న్యూఢిల్లీ,సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:బీజేపీ సర్కారు వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చాక సంస్కరణ పేరిట మరింత దూకుడు పెంచింది. మోదీ సర్కారు అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే ఎన్నో సంచలనాలకు నాంది పలికింది. జనధన్ ఖాతాలు, పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలు వంటి కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇక రెండోసారి పొత్తుల ఎత్తులతో సంబంధం లేకుండానే బీజేపీకే అత్యధిక సీట్లు వచ్చాయి. దీంతో మోదీ సర్కారు తగ్గేదేలా అన్నట్లుగా వ్యవహరిస్తోంది. పార్లమెంటులో కీలక బిల్లులను ఆమోదింపజేసుకుంటోంది. అయితే మోదీ సర్కారు దూకుడు వల్ల కొన్ని విమర్శలను సైతం ఎదుర్కోంటోంది.ప్రస్తుత కరోనా కట్టడిపై ఫోకస్ పెట్టిన బీజేపీ సర్కారు మరో సంచలనానికి శ్రీకారం చుట్టబోతోంది. భారతదేశంలోని మహిళలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా పోషకాహార లోపాన్ని నివారించడానికి ఫోర్టిఫికేషన్ రైస్(బలవర్ధమైన బియ్యం)ను పంపిణీ చేస్తామని ప్రకటించారు. ముందుగా మధ్యాహ్న భోజన పథకాల ద్వారా ప్రారంభిస్తామని చెప్పారు. అందుకు తగ్గట్టుగానే ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఫోర్టిఫైడ్ రైస్ ను సరఫరా చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఫోర్టిఫికేషన్ బియ్యాన్ని ఎలా తయారు చేస్తారనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రతీఒక్కరూ ఆసక్తి చూపుతున్నారు.ఒకప్పుడు మహిళలు ఇంటి పనులతోపాటు వ్యవసాయ పనులు చేసేవారు. అయిన వారంతా ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. అయితే నేటి మహిళలు కేవలం ఇంటి పనులకే బాగా అలసిపోతున్నారు. సాధారణంగా మహిళలు ఇంటి పనితోపాటు రకరకాలు పనులు చేస్తుంటారు. దీంతో వారికి ఎక్కువ మొత్తంలో శక్తి ఖర్చు అవసరం అవుతుంది. దీంతో వీరికి బలవర్ధకమైన ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్ల స్త్రీలు పౌష్టికాహారంతో కూడిన ఆహారం తీసుకోవడం లేదని సర్వేలు చెబుతున్నాయి. ఈక్రమంలోనే 30ఏళ్లలోపు మహిళలు సైతం త్వరగా అనారోగ్యం బారిన పడుతున్నారు. దీనికి పరిష్కారంగా మోదీ సర్కారు ఫోర్టిఫికేషన్ రైస్ ను తీసుకొస్తుంది.సాధారణంగా బియ్యాన్ని పాలిష్ చేయకుండా ఎవరూ వండుకోరని అందరికీ తెల్సిందే. అయితే పాలిష్ చేయడం వల్ల అందులో ఉండే ఖనిజాలు.. పోషకాలు పెద్దమొత్తంలో వెళ్లిపోతున్నాయి. కానీ బియ్యం పాలిష్ చేయకపోతే అందులో మలినాలు ఉంటాయని మరికొందరు అంటున్నారు. దీని వల్ల కూడా అనారోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు. దీంతో మాధ్యమేరవల్ల మలినాలు ఉంటాయని కొందరి వాదన. ఈ సమస్యను నివారించడానికి పోర్టిఫికేషన్ రైస్ ను పంపిణీ ఒక్కటే వ రా ం ౕ గ వ ం ని అంటున్నారు.సాధారణంగా వరిని పండించడం ద్వారా బియ్యం వస్తాయి. వీటిని పాలిష్ చేసిన తర్వాత పంపిణీ చేస్తున్నారు. దీంతో బియ్యంలోని పోషకాలు పోతున్నాయి. అయితే 'బియ్యాన్ని పిండి చేసి అందులో ఫుడ్ అండ్ సేఫ్టీ స్టాండర్స్ ఆఫ్ ఇండియా ఆమోదించిన మోతాదులో విటమిన్లు, ఖనిజాలను కలిపి తిరిగి బియ్యపు గింజలుగా మారుస్తారు. దీనినే 'ఫోర్టిఫైడ్ రైస్' అంటారని న్యూయార్క్ చెందిన బయోలాజికల్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పోషకాహార లోపాన్ని నివారించడానికి బియ్యంతోపాటు ఇతర పప్పు ధాన్యాల్లో ఖనిజాలు, లవణాలను జత చేసే ప్రక్రియను ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆహార వ్యవసాయ సంస్థ చేస్తున్నాయి.మనదేశంలో ఫోర్టిఫైడ్ రైస్ తయారు చేయడానికి హైదరాబాద్లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్(ఐసీఏఆర్)లో పరిశోధన చేస్తోంది. ఫోర్టిఫైడ్ రైస్ తయారు చేయడానికి 135 రోజులు పడుతుందట. హెక్టారుకు 50క్వింటాళ్ల దిగుబడి రాగా బియ్యాన్ని పాలిష్ చేసిన తర్వాత కూడా అందులో జింక్ అధికంగా ఉంటుందని ఐసీఏఆర్ పేర్కొంది. డీడీ ఆర్ ధన్ 45 అనే వరి రకాన్ని ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పండించవచ్చని చెబుతోంది. ఈ రాష్ట్రాల్లో ఈ రకం వరి పంటను పండించడం ద్వారా భారీ మొత్తంలో ఫోర్టిఫైడ్ రైస్ తయారు చేయొచ్చని ఐసీఏఆర్ స్పష్టం చేస్తుంది.ప్రతీ కిలో ఫోర్టిఫైడ్ రైస్ లో 28 మిల్లీ గ్రాముల ఇనుము, 75 నుంచి 125 మిల్లి గ్రాముల ఫోలిక్ యాసిడ్ ఉండనుందట. ఈ రైస్ తినడం వల్ల మహిళల్లో రక్తహీనత లోపం దూరమవుతుందని సైంటిస్టులు చెబుతున్నారు. దీంతో ఈ రైస్ కు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల మహిళల్లో పౌషికాహార లోపాన్ని నివారించవచ్చని అంటున్నారు. ఈ రైస్ పంపిణీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు మోదీ సర్కారు సిద్ధమవుతోంది. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ దేశ ప్రజలకు ఈ రైస్ నే ఇవ్వాలని భారీగా పండించేందుకు రెడీ అవుతోంది. దీని పరిశోధనలకు కేంద్రం భారీగా నిధులు వెచ్చిస్తోంది.

# రాహుల్... బ్యాక్ స్టెప్

అదిలాబాద్,సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ నేతలు. వాళ్లు ఒకటి తలిస్తే.. అధిష్టానం ఇంకోటి తలిచినట్టుంది. ఈ గ్రూపుల కొట్లాటలో.. తలదూర్చడం ఎందుకనుకున్నారో ఏమో కానీ.. ఇప్పట్లో తెలంగాణలో రాహుల్ గాంధీ సభ ఉండే అవకాశం లేదని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. వాస్తవానికి.. ఈ నెల 8నే గజ్వేల్ లేదా.. నర్సాపూర్ నియోజకవర్గంలో దళిత గిరిజన దండోరా సభను నిర్వహించాలని ఆ పార్టీ భావించింది.ఆ తర్వాత 17న తెలంగాణ ఉద్యమ కేంద్రం వరంగల్ లో ముగింపు సభను ధూంధాం గా నిర్వహించి సత్తా చాటాలని.. రాహుల్ గాంధీని పిలిపించి రచ్చ చేయాలని భావించింది. కానీ.. సీన్ రివర్స్ అయ్యింది. రాహుల్ రావడం లేదట. ఈ విషయాన్ని స్వయంగా గాంధీ భవన్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.కాకుంటే.. వారు చెబుతున్న కారణం మాత్రం మరోలా ఉంది లెండి. దేశ రాజకీయాల దృష్ట్యా రాహుల్ గాంధీ చాలా బిజీగా ఉన్నారని.. ఇప్పట్లో ఆయన వరంగల్ కు వచ్చే అవకాశాలు లేవని.. కాబట్టి 17న అక్కడ దళిత గిరిజన దండోరా ముగింపు సభ పెట్టినా.. రాహుల్ లేకుండానే నిర్వహించుకోవాలని.. రేవంత్ అండ్ బ్యాచ్ కు సంకేతాలు అందాయట. ఇది.. పార్టీ శ్రేణుల్లో కొంత అసంతృప్తిని కలిగించిందన్నది వాస్తవం.ఇది తెలుసుకున్న రేవంత్ టీమ్.. ప్లాన్ చేసింది. రూట్ మార్చింది. 8న గజ్వేల్ లో సభ నిర్వహించాలంటే సమయం సరిపోదు కాబట్టి.. ఆ నిర్ణయాన్ని మార్చి.. నేరుగా 17నే ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలోనే సభ నిర్వహించాలన్న ఆలోచనకు వచ్చారట. ఈ సభకు సమయం కూడా సరిపోతుందని భావిస్తున్నారట. రాహుల్ రావడం లేదు కాబట్టి.. మరో ముఖ్యనేతను ఆ ్ ్వ ని ం చా ల ని నిర్ణయించారట.లోక్ సభలో కాంగ్రెస్ పక్ష నేతగా బలమైన గళం వినిపిస్తున్న మల్లికార్జున ఖర్గేను.. రాహుల్ బదులుగా ఈ సభకు ఆహ్వానించి.. తమ పోరాటాన్ని జనంలోకి బలంగా తీసుకువెళ్లాలని రేవంత్ టీమ్ కసరత్తు చేస్తోందని మీడియాలో వార్తలు వస్తున్నాయి. మరోవైపు.. ఖర్గే అయినా వస్తారా.. దేశ రాజకీయాల్లో ఉన్న పరిస్థితులను సాకుగా చూపి.. ఆయన కూడా రాకుండా ఉంటారా.. అన్న ప్రశ్న.. కాంగ్రెస్ శ్రేణుల నుంచి వ్యక్తమవుతోంది.

పోవుడు కాదు... పంపించుడే

మరో వైపు తెలంగాణ కాంగ్రెస్ లో మళ్లీ కోమటిరెడ్డి వెంకటె రెడ్డి కలకలం తీవ్రమవుతోంది. పీసీసీ ఆదేశాలను పట్టించుకోకుండా ఆయన వైఎస్ఆర్ ఆత్మీయ సమ్మేళనానికి వెళ్లడం.. ఆ తర్వాత పీసీసీపైనే.. నిద్రపోతోందా.. అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించడం చూస్తుంటే.. ఆయన తాడో పేడో తేల్చుకోవడానికే సిద్ధమైనట్టు కనిపిస్తున్నారు. కాకుంటే.. తనకు తానుగా కాకుండా.. పార్టీనే స్వయంగా వెళ్లగొట్టేలా వ్యవహరిస్తున్నట్టుగా కనిపిస్తోంది.ఇందుకు తగ్గట్టుగానే.. కోమటిరెడ్డి మొదటి నుంచీ ఢీ అంటే ఢీ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. రేవంత్ పీసీసీ చీఫ్ అయినప్పుడు.. ఆ పోస్టు అమ్ముడుపోయిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత.. వీలు కుదిరినప్పుడల్లా రేవంత్ పై నర్మగర్భ వ్యాఖ్యలు కొనసాగిస్తూ వచ్చారు. మరోవైపు.. రేవంత్ మాత్రం గతంతో పోలిస్తే కాస్త భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. తన నోటికి పని చెప్పకుండా.. చేతలతోనే ముందుకు వెళు తున్నారు.ఇది.. కోమటిరెడ్డికి మరింత ఆగ్రహాన్ని తెప్పించినట్టుంది. అందుకే.. అందివచ్చిన అవకాశంగా వైఎస్ఆర్ ఆత్మీయ సమ్మేళన సభను తీసుకున్న ఆయన.. మరోసారి నోటికి పని చెప్పారు. తోటి నేతలకు భిన్నంగా నడుచుకుంటూ విజయమ్మ సభకు హాజరయ్యారు. వైఎస్ ను కీర్తిస్తూ.. రేవంత్ అండ్ టీమ్ ను మరింత ఇరకాటంలోకి నెట్టాలని ప్రయత్నించారు. చూస్తుంటే.. ఆయన ప్రయత్నం ఫలించినట్టే కనిపిస్తోంది.పీసీసీ ప్రచార కమిటీ బాధ్యుడు మధు యాష్కీ.. ఈ విషయంపై ఘాటుగా స్పందించారు. కావాలనుకుంటే కోమటిరెడ్డి పార్టీ నుంచి వెళ్లిపోవచ్చని వ్యాఖ్యానించారు. అంతే కానీ.. ఇలా పీసీసీ పరువు తీసేలా వ్యవహరించవద్దని కాస్త గట్టిగానే కామెంట్లు వదిలారు. ఈ సమయంలో కూడా.. కోమటిరెడ్డి గురించి రేవంత్ నోరు మెదిపింది లేదు. ఏది జరిగితే అది.. అన్నట్టుగానే ఆయన వ్యూహాత్మక మౌనాన్ని కొనసాగిస్తున్నారు.ఇదే అవకాశంగా మలుచుకుంటున్న కోమటిరెడ్డి.. తనకు తానుగా పార్టీ వీడేది లేదని.. పంపిస్తే వెళ్లిపోయేందుకు సిద్ధమే అని అన్నట్టుగా విమర్శల మీద విమర్శలు చేస్తున్నారు. ఆయన దూకుడు ఎక్కడివరకూ వెళ్తుంది.. నిజంగానే పీసీసీ కాస్త తీవ్రంగా స్పందించి.. హై కమాండ్ కు ఫిర్యాదు చేసి.. కోమటిరెడ్డిని వదిలించుకుంటుందా.. అన్నది పార్టీ వర్గాలకు మింగుడుపడకుండా ఉంది.

# ఒంటరిగానే హుజురాబాద్ బరిలోకి

కరీంనగర్, సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో ఏ పార్టీకిలేని ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉంది. స్వాతంత్ర్య భారతదేశాన్ని అత్యధిక కాలం పరిపాలించింది కూడా కాంగ్రెస్సే. ఆ పార్టీకి అధికారంలోకి రావడం.. రాకపోవడం కొత్తేమీకాదు. అయినప్పటికీ గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కోంటోంది. వరుసగా రెండుసార్లు కేంద్రంలో కాంగ్రెస్ అధికారం కోల్పోవడంతో ఆ ప్రభావం రాష్ట్రాలపైన పడుతోంది. దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ గెలిచిన తీరాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో కాంగ్రెస్ రాబోయే ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది.ఎన్డీఏ సర్కారు వరుసగా పదేళ్లు అధికారంలో ఉండటంతో ఆపార్టీపై సహజంగానే వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. దీనికితోడు కరోనా ప్రభావం మోడీ సర్కారుపై పడనుంది. పెట్రోల్, డీజీల్, నిత్యావసర, రైతు వ్యతిరేక చట్టాలు బీజేపీకి మైనస్ గా మారనుండగా కాంగ్రెస్ కు అడ్వాంటేజ్ కానున్నాయి. మరోవైపు రోజురోజుకు మోదీ గ్రాఫ్ క్రమంగా పడుతోంది. ఇది కూడా కాంగ్రెస్ పార్టీకి వరంలా మారనుందిఅయితే వీటి ప్రభావం తమపై పడకుండా బీజేపీ ప్లాన్ చేసుకుంటోంది. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడానికి అస్త్రాలను సిద్ధం చేసుకుంటూ ముందుకెళుతోంది. కాంగ్రెస్ ముక్తభారత్ నినాదంతో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ ను అడ్రస్ లేకుండా చేస్తోంది. బీజేపీపై ప్రజల్లో కొంత వ్యతిరేకత వచ్చినప్పటికీ కాంగ్రెస్ ను బలహీన చేయడం ద్వారా తాము అధికారంలోకి వచ్చేలా మోదీ సర్కార్ ప్లాన్ చేస్తోంది.వరుసగా మూడోసారి కూడా కాంగ్రెస్ ప్రతిపక్షానికే పరిమితమైతే ఆపార్టీ మళ్లీ కోలుకోవడం కష్టమనే టాక్ విన్పిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం వచ్చే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ముందుగా ఉత్తరప్రదేశ్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోవాల్సి ఉంటుంది. అత్యధిక పార్లమెంట్ స్థానాలు ఉన్న ఉత్తర ప్రదేశ్లో కాంగ్రెస్ గెలుపు ఢిల్లీలో అధికారంలోకి రావడానికి ఈజీ మార్గం. అందుకే ఇక్కడ సత్తాచాటడం ద్వారా వచ్చే ఎన్నికలకు సమరశంఖాన్ని పూరించాలని భావిస్తుంది. ఉత్తరప్రదేశ్లో బీజేపీ సర్కారు బలంగా ఉంది. అదే సమయంలో ప్రాంతీయ పార్టీలైన సమాజ్ వాదీ పార్టీ.. బహుజన్ సమాజ్ పార్టీలను కాంగ్రెస్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉత్తర్ ప్రదేశ్ పార్టీ వ్యవహారాలను ప్రియాంక గాంధీ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఎన్నికలను కాంగ్రెస్ ఏమేరకు సమాయత్తం అవుతుందంటే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.ఇక గతంలో కాంగ్రెస్ పార్టీ సమాజ్ వాదీ పార్టీతో పొత్తు పెట్టుకుంది. అయితే ఆశించిన ఫలితం రాలేదు. దీంతో ఈసారి తాము కాంగ్రెస్ ను కలుపుకుని వెళ్లేది లేదని సమాజ్ వాదీ పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఇక యూపీలో దాదాపు రెండు వందలకు పైగానే చిన్నచితక పార్టీలున్నాయి. వీటిని కలుపుకుని పోయేందుకు బీజేపీ, ఎస్పీ, బీఎస్పీలు ప్రయత్నిస్తున్నాయి. గత ఎన్నికల్లో ఈ పార్టీల వల్ల ప్రధాన పార్టీల ఓట్లు భారీగా చీలిపోయాయి.కాంగ్రెస్ మాత్రం ఈ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్లేందుకు సిద్ధమవడం ఆసక్తిని రేపుతోంది. ఈమేరకు ఉత్తరప్రదేశ్లో తాము ఒంటరిగానే బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా లోక్ సభ ఎన్నికలకు వెళ్లాలని ఆపార్టీ భావించడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. అయితే గత పార్లమెంట్ ఎన్నికల్లో స్వయంగా రాహుల్ గాంధీయే అమేధీ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఈనేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఉత్తరప్రదేశ్ లో ఏమేరకు సీట్లను సాధిస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ చేస్తున్న ఈ సాహసం ఆపార్టీని గట్టెక్కిస్తుందా? లేదంటే నిలువునా ముంచుతుందా? అనేది మాత్రం వేచిచూడాల్సిందే..!

## ఈ నెల 8న మినీ జాబ్ మేళా

మంచిర్యల బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలో గల జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో ఈ నెల 8వ తేదీన మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశిక్ వెంకట రమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ వెంట విద్యార్హతల నిజ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, ఎంప్లాయిమెంట్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ధృవపత్రాల నకలు ప్రతులు తీసుకొని రావాలని, అర్హత గల వారికి మంచిర్యాల పరిసర ప్రాంతాలలో, హైదరాబాద్లో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంప్లాయ్మెంట్ కార్డు రెన్యువల్ లాప్స్ అయిన వారు పునరుద్ధరించు కొను ట కు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని, ఆన్లైన్లో పునఃరుద్ధరించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## విద్యార్థుల వాక్సినేషన్ పై దృష్టి సారించాలి: డిఐఈఓ శ్రీధర్ సుమన్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06(ప్రజాపాలన): జిల్లాలో ఇంటర్మీడియట్ చదువుతున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి వ్యాక్సినేషన్ వేయించుకునేలా కళాశాల యాజమాన్యాలు దృష్టి సారించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డిఐఈఓ) శ్రీధర్ సుమన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు కళాశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల లో నిర్వహిస్తున్న భౌతిక తరగతులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. మారిన సేలబస్ పాఠ్యపుస్తకాలను, అనుసరించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన వారి జాబితాను ఇంటర్ బోర్డు జారీ చేసిందని, జిల్లావ్యాప్తంగా ద్వితీయ సంవత్సరం 625 మంది విద్యార్థులు, ప్రథమ సంవత్సరం 202 మంది విద్యార్థులు మొత్తం 827 మంది విద్యార్థులు రెండు రోజులలో వ్యాక్సినేషన్ వేయించుకోవాలని అన్నారు. విద్యార్థులందరూ వ్యాక్సినేషన్ వేయించుకునేలా ప్రిన్సిపాల్ లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెంటర్కు వెళ్లే విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డు తీసుకుని వెళ్లాలని సూచించారు.

## నటరాజ కళాక్షేత్ర విద్యార్థులకు నంది అవార్డులు




జన్నారం సెప్టెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రానికి చెందిన నటరాజా కళాక్షేత్రం విద్యార్థులు కాళహస్తిలో జరిగిన లాస్యం జాతీయ నృత్యోత్సవాలు పురస్కరించుకొని సిటిజెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి నృత్యోత్సవం లో ప్రతిభ కనబరిచిన అందుకు నంది బహుమతులు లభించినట్లు నటరాజ కళా క్షేత్రం నిర్వాహకురాలు నర్మదా గౌడ్ తెలిపారు, అలాగే కళాక్షేత్ర మాస్టర్ నర్మదా గౌడ్ కు అబ్దుల్ కలాం ఎక్సెలెన్స్ అవార్డు దక్కినట్లు నర్మదా గౌడ్ తెలిపారు, ఈ మేరకు సొసైటీ ప్రతినిధి వెంకటేశ్వరరావు ఆనందయ్య చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు ఆమె తెలిపారు నంది బహుమతులు పొందిన విద్యార్థులను పలువురు మండల వాసులు అభినందించారు,,

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం




జన్నారం సెప్టెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ పుష్పలత కు వినతి పత్రం సమర్పించారు, సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కనికరం రాజన్న మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు అలాగే రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న కానీ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా తీర్చలేదని విమర్శించారు సిపిఎం పార్టీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు,

## రావినూతల ఉన్నత పాఠశాలలో మాస్కుల వితరణ



బోనకల్లు సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండలం రావినూతల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుపూజోత్సవం పురస్కరించుకొని లైన్స్ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మాస్క్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క మాస్కులు పంపిణీ కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ సభ్యులైన శ్రీ మెడిశెట్టి మదన్మోహన్, గుంటుపల్లి దివాకర్ గుప్తా, శ్రీమతి తేజస్విని, మరియు రావినూతల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎండి గౌస్ ఉద్దీన్,ద్వారాఈ మాస్క్ లను విద్యార్థులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు,కె సైదులు,పి ఈ టి నారాయణ రావు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది లైన్స్ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

## పలు చోట్లా కరోనా వాక్సిన్ - ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య



మధిర సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: దెందుకూరు పిహెచ్సి పరధిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున పలు గ్రామాల్లో కరోనా వాక్సిన్ కేంద్రాలు ఏర్పాటు చేసి మిగిలిన వారికీ కరోనా వాక్సిన్ వేయిస్తున్నట్లు పిహెచ్సి దెందుకూరు సెక్టర్ సూపర్ వైజర్ లంకా కొండయ్య వివరించారు.ఈరోజు తొండల గోపవరం తొర్లపాడు, మహాదేవపురం, రాయపట్నం ఖమ్మంపాడు, దెందుకూరు, మడుపల్లి, లడక్ బజార్, మధిర %ంఎ% కాలనీ, అంగన్వాడీ కేంద్రాల నందు కోవీ షీల్డ్ వాక్సిన్ 18ం దాటిన వారికీ మరియు సీనియర్ సిటిజెన్ లకు 1%ర్% డోస్ రెండవ డోస్ వేశారు అని వివరాలు తెలియపరిచినారు. ఇంకా మన గ్రామాల్లో కరోనా వాక్సిన్ వేయించుకోని వారు చాలా మంది వున్నారు అని వ్యవసాయకూలీలు ఒక పూట వెసులుబాటు చూసుకొని కరోనా వాక్సిన్ వేయి%శీ%చు కోవాలి అని ఈ రోజు ఖమ్మం పాడు తొండల గోపవరం, తొర్ల పాడు గ్రామాల్లో ఉన్న ముఠా మేస్త్రిలు కలసి వాక్సిన్ కూలీ లు అందరికి వేయించాలీ అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు తో పాటు ఆరోగ్య సిబ్బంది హెచ్స్ సుబ్బలక్ష్మి హెచ్స్ కాంత లీలా ఎఎన్ఎం లు జయమ్మ లక్ష్మి విజయ భారతి విజయకుమారి విజయలక్ష్మి రాజ్రశ్వరి అరుణ నాగమణి సునీలా హెచ్ఎ గుర్రం శ్రీను ఆశ లు ఐకేపీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది మెప్మా సిబ్బంది జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేత



బెల్లం పల్లి సెప్టెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల కరోనాతో మృతిచెందిన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కొనంపేట కూర్మగూడెం గ్రామానికి చెందిన సూర మారయ్య కుటుంబానికి ప్రతి నెల ఇస్తున్నట్లు 3వ నెల అయిన ఈ నెలలో కూడా 25 కిలోల బియ్యం, కూరగాయలు, మరియు నిత్యావసర సరుకులు సోమవారం నాడు పంపిణి చేయడం జరిగిందనీ ఆల్ ముస్లిం మైనార్టీ వెల్ ఫేర్ కమిటీ మరియు ఆల్ ముస్లిం మైనారిటీ యూత్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే కొనంపేట లోని మానసిక మరియు శారీరక వికలాంగుల కుటుంబానికి మరియు క్యాన్సర్ వ్యాధి తో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకులు మరియు కూరగాయలు పంపిణీ చేయడం జరిగిందనీ వారు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి,మాట్లాడుతూ ప్రతి నెలా బియ్యం కూరగాయలు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఆల్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ జాయింట్ ఆక్షన్ కమిటీ మరియు ఆల్ ముస్లిం మైనార్టీ యూత్ కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అన్వర్ ఖాన్, అన్వరుద్దీన్,ఉపసర్పంచ్ సుమలత-రమేష్, మాజీ జడ్పిటిసి కోడిపే భారతి శంకర్, యండి. జాఫర్, ఆల్ ముస్లిం మైనార్టీ యూత్ కమిటీ సభ్యులు తాజ్ ఖాన్, రషీద్ ఖాన్,గజ్జల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గతంలో జరిగినట్లే బాలాపూర్ గణనాథుని పూజలు



బాలాపూర్: సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గతంలో జరిగిన గణేష్ ఉత్సవాలు చూడముచ్చట వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బాలాపూర్ గ్రామంలో గణపతి మహోత్సవాలకు మండపంలో గణనాథునికి గతంలో జరిగినట్లు ఉత్సవ కమిటీ సభ్యులందరూ కలిసి దగ్గర ఉండి అతి జాగ్రత్తగా స్టేజినీ తయారు చేస్తున్నారు. 15 అడుగులతో గణనాథుని విగ్రహాన్ని, సెప్టెంబర్ 10న ప్రతిష్టించపోతున్నామని, భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని అన్నారు. గతంలో జరిగినట్లు లడ్డు వేలం ఉంటుందని అదేవిధంగా గణనాథుని నిమజ్జనానికి చూడముచ్చటగా వైభవంగా అట్టహాసంగా జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులందరూ అన్నారు. కోవిడ్-19 నియమ నిబంధనలు పాటిస్తూ, గణనాథుని దర్శించుకునే భక్తులందరు పాటించగలరని కోరుకున్నారు. పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రజలు..... గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులందరికీ సహకరించగలరు కోరారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి: మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపద్యాయని, ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలో సుమారు 70 మంది టీచర్లను డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో కలిసి అంగరంగ వైభవంగా సన్మానం చేసినారు.ఈ సమావేశంలో ఎంఈఓ శశిధర్, ప్రదనోపాధ్యాయులు సత్యప్రసాద్, సుశీల, రామయ్య, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బొడిగే స్వాతి, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి, అమర్ సింగ్, తుంకుంట్ల ప్రసన్న లక్ష్మీ, పాశం శశిరేఖ, బండారు మంజుల, కుర్ర షాలిని, అలువాల సరిత, కౌడే పోచయ్య, పిట్టల మల్లేష్, భీంరెడ్డి నవీన్ రెడ్డి, ఎన్. మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చెరుకు వరలక్ష్మి, షేక్ ఇర్ఫాన్, నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి, యాసారం మహేష్, లేతాకుల రఘుపతి రెడ్డి, వీరమల్ల సత్యనారాయణ, పాశం బుచ్చి యాదవ్, బండారు రవీందర్, జావిద్ ఖాన్ గారు, ఉపద్యాయని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేదల పలువురికి సీఎం సహాయనిధి



బాలాపూర్:సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఆపదలో ఆదుకోన్న, అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వమని స్థానిక కార్పొరేటర్ చుక్క శివ కుమార్ అన్నారు.బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి మామిడిపల్లి 11వ డివిజన్ కార్పొరేటర్ చుక్క శివ కుమార్ సహకారంతో ఆ డివిజన్ వారు నిరుపేద కుటుంబాలు ఆపదలో ఉన్నారని తెలుసుకొని, సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లికేషన్ చేశారు. మామిడిపల్లి గ్రామ నివాసులైలు అనారోగ్యంతో బాధపడి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆ నిరుపేద కుటుంబానికి చెందిన కోట్ల బాబు తండ్రి పెద్ద నరసింహ్మా కి (25,000) వేల రూపాయలు, ఈరంకి రాజ్ కుమార్ గౌడ్ తండ్రి నరసింహా గౌడ్ (30,000) వేల రూపాయలు, లిక్కి సీతా రామ్ రెడ్డి తండ్రి లిక్కి బాల్ రెడ్డి (60,000) వేల రూపాయలు, సీఎం రిలీఫ్ ఫండ్ సహాయనిధి చెక్కులను మన రాష్ట్ర తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా బాధితులకు అందజేశారు. బాధితులు మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఆదుకున్న స్థానిక కార్పొరేటర్, టీఆర్ఎస్ నాయకులకు ముఖ్యంగా మంత్రి కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక కార్పొరేటర్ నిరుపేదలకు ఎల్లవేళలా అండగా నిలుస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ నిమ్మల నరేందర్ గౌడ్, 12 వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ పై దాడిని నిరసిస్తూ బారి ఎత్తున ర్యాలీ నిరసన...



పాలేరు సెప్టెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :నేలకొండపల్లి మండల ఫొటో విడియో గ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యం లో ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండిస్తూ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్లు నిరసన ర్యాలీ బంద్ కు పిలుపునిచ్చారు ఆంధ్ర ప్రదేశ్.అనంతపురంలో ఓ హోటల్లో ప్రోగ్రాం లో ఉన్న. భాషా అనే ఫొటో గ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేములూరు నాగరాజు దేవర, పిలుపు మేరకు ఈ రోజు అనగా సెప్టెంబర్ 6వ తేది సోమవారం 4 గంటల 30 నిమిషాలకు నేలకొండపల్లి మండల కేంద్రం లో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్లే కార్డ్స్ చూపిస్తూ నిరసన తెలిపారు.ఖమ్మం జిల్లా ఫొటో విడియోగ్రాఫర్స్ నేలకొండపల్లి మండలం శ్రీరామ్ సెంటర్ నందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు ఈ బంద్ లో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, మాట్లాడుతూ అనంతపురం హోటల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని నిరసన తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు సిద్దల శ్రీనివాస్ రావు, మండల ఉపాధ్యక్షుడు వారికుప్పల గోపి,జిల్లా కమిటీ నెంబర్ నోములు నాగేశ్, మాజీ మండల అధ్యక్షుడు వల్లాల ఉపేందర్,గొలుసు ఆంజనేయులు,రాజు,జిల్లా నాయకులు దండా శ్రీనివాస్,రమాగిరి రవి, మారగాని,కొత్తకొండ వేంకటేశ్వరరావు,కొమ్మూరి నరేష్, మారగాని పద్మారావు , మౌలానా జెర్రిపోతుల అంజనీ,కుక్కల జానీ,కైలసపు రేణు,ఫొటోగ్రఫిఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు...

## మహిళలను గౌరవించని ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలి



బెల్లంపల్లి సెప్టెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: మహిళలు అనే గౌరవం లేకుండా సొంత పార్టీ మహిళ నాయకురాలైన తోడే పద్మారెడ్డిని అసభ్య పదజాలంతో తిట్టడం చంపుతానని బెదిరించడం సిగ్గుచేటైన విషయమని, జరిగిన సంఘటనకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వెంటనే రాజీనామా చేయాలని బెల్లంపల్లి అఖిలపక్షం డిమాండ్ చేసింది.సోమవారం నాడు స్థానిక సిపిఐ కార్యాలయంలో జేఏసీ అధ్యక్షుడు సూరి బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళ అనే గౌరవం లేకుండా పద్మా రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్యే పై వెంటనే చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని వారన్నారు.అవినీతిపరుడైన తను తన అనుచరులు చేస్తున్న అక్రమ కార్యకలాపాలకు పద్మా రెడ్డి కుమారుడు కృష్ణారెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోయినందుకు ఆతని తల్లి పద్మా రెడ్డిని దూషించడం , చంపుతానని బెదిరించడం ఎంతవరకు సమంజసమని వారు నిలదీశారు, వెంటనే ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి పద్మా రెడ్డి కి పోలీసు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలోకాంగ్రెస్ పార్టీ. సిపిఐ, పార్టీ తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ టిపి పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ యాత్రలో హనుమంతుడి వేషాధారణతో ఆకట్టుకున్న గోపి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : బండి సంజయ్ ప్రజా సంగ్రామ పాదయాత్రలో శేరిలింగంపల్లికి చెందిన కళాకారుడు హనుమంతుడి వేషధారణలో సందడి చేశారు. పీఏ నగర్‌లో నివాసం ఉండే గోపినాయకుడు వృత్తి రిత్యా డ్యాన్స్ మాస్టర్. అదేవిధంగా రవికుమార్ యాదవ్(ఆర్కేవై) టీం సభ్యుడిగా స్థానికంగా సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటుంటాడు. కాగా ప్రజా సంగ్రామ యాత్ర ఆదివారం వికారబాద్ జిల్లాలో కొనసాగుతున్న నేపథ్యంలో గోపినాయుడు హనుమంతుడి వేషదారణలో యాత్రికులను ఆకట్టుకున్నారు. రవికుమార్ యాదవ్ గోపిని బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అరవింద్‌లకు పరిచయం చేశారు. హనుమంతుడి రాకతో ప్రజా సంగ్రామ యాత్రలో బిజెపి శ్రేణుల ఉత్సాహం రెట్టింపయ్యిందని బీజేపీ నాయకులు గోపి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, ఆకుల లక్షణ్ ముదిరాజ్, కురుమ సూర్ణ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గురువులే మార్గదర్శకం



బాలాపూర్: సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: తిరుమల హిల్స్ కాలనీలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గంగాధర్,ఉపాధ్యాయులు సుజాత,ఆంజనేయులు, స్వరాజ్యలక్ష్మి, రాజేశ్వరి, అదేవిధంగా అంగన్వాడీ టీచర్ అరుణ గార్లను సర్వేపల్లి రాధా కృష్ణ జయంతి... గురుపూజోత్సవహాని పురస్కరించుకొని శాలువాతో సత్కరించి సన్మానం చేసినారు.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.... రాజకీయ నాయకులు గానీ, ఉద్యోగుల గాని, సమ సమాజం గాని, అభివృద్ధి జరగాలంటే గురుదక్షిణ ఉండాలని, గురువులే ప్రతి ఒక్క పనులకు మార్గదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్ ఫ్లోర్లీడర్ కేసర కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు హరినాథ్ రెడ్డి, భీమ్ రాజ్,మున్సిపల్ అధికారులు డి. ఈ గోపీనాథ్, ఏ. ఈ శ్రీనివాస్, తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షులు రఘు, శ్రీధర్, శ్రీనివాస్, నరసింహ్మా, గిరిరాజ్, గోపాల్, కాలనీవాసులు విద్యార్థులు తోపాటు తల్లిదండ్రులు మాట్లాడుతూ... గురువే ప్రాధాన్యమని ఈనాటి చిన్నారులను రేపటి భావి పౌరులుగా తీర్చిదిద్ది సామర్థ్యం గల వారు ఉపాధ్యాయులు అని విద్య నేర్పిన గురువులందరికి పాదాభివందనం తెలియజేశారు. గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా స్కూల్లో మొక్కలు నాటారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 07, సెప్టెంబరు 2021

# మరో యుద్ధం మొదలైంది!

గెలవని యుద్ధం ఎన్నాళ్ళు చేస్తామనే ఆలోచనొచ్చాక, ఎవరికైనా పోరాటం కొనసాగించడం కష్టమే. లేస్తే మనిషిని కాననే అగ్రరాజ్యానికైనా నిస్పృహ తప్పదు. ఇరవయ్యేళ్ళ క్రితం స్వాతిశయంతో అఫ్గాన్‌లో మొదలుపెట్టిన తీవ్రవాదంపై యుద్ధానికి అమెరికా ఎట్టకేలకు అగౌరవ ప్రదమైన రీతిలో స్వస్తి చెప్పింది. అమెరికన్ చరిత్రలోనే ఎన్నడూ లేనంత కాలంగా సాగుతున్న అఫ్గాన్‌లోని యుద్ధమనే నెత్తిమీది బరువును ఎప్పుడు దించేసుకుందామా అని కొన్నేళ్ళుగా చూస్తున్న అమెరికా ఎట్టకేలకు ఆ భారం వదిలించుకుంది. సైనిక ఉపసంహరణకు తనకు తాను చెప్పిన తుది గడువు ఆగస్టు 31 కన్నా 24 గంటల ముందే 30వ తేదీ అర్ధరాత్రికే అంతా ముగిం చింది. రెండేళ్ళ క్రితం 2020 ఫిబ్రవరిలో శాంతి ఒప్పందం పేరిట తాలిబన్లకు చట్టబద్ధతనూ, లేని పోని బలాన్ని అందించి అమెరికా తప్పు చేసింది. చివరకు అఫ్గాన్‌లో శాంతియుత, సుస్థిర వ్యవస్థకు చోటివ్వకుండా హడావిడి డెడ్‌లైన్ ప్రకటన, ప్రణాళిక లేని సైనిక ఉపసంహరణలతో ఆఖరి తప్పూ పూర్తి చేసింది. ఆఖరి విమానంలో అమెరికా తాత్కాలిక రాయబారి, సైనికాధికారి సహా మిగిలిన కొందరు సైనికులూ తిరుగుముఖం పట్టారు. ఆగస్టు 15న కాబూల్ కైవసంతో మొదలైన తాలిబన్ల జైత్రయాత్రకు పదిహేను రోజుల్లోనే దక్కిన పతాకస్థాయి విజయమిది. చివరి దాకా పహారా కాసిన కాబూల్ విమానాశ్రయాన్ని సైతం అమెరికన్ సైనికులు ఖాళీ చేయడంతో, ఇప్పుడు అఫ్గాన్ మొత్తం తాలిబన్ల చేతికి వచ్చేసినట్టయింది. పంజ్‌షీర్ లోయ లాంటి చోట్ల అంతర్గత ప్రతిఘటన ఉన్నా, ఆధిపత్యం తమదేనని నిరూపించుకొనేందుకు వారు సిద్ధమవుతున్నారు. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ అఫ్గానిస్తాన్ అవతరించిందంటూ గాలిలో కాల్పులతో సాయుధ తాలిబన్ల సంబరాలు... గాలిలో హెలికాప్టర్ మీద నుంచి మనిషిని ఉరి తీయడాలు... చూశాక కొత్త హయాం ఎలా ఉంటుందో అనూహ్యమేమీ కాదు. 'మా దేశం మీదకొస్తే, ఎవరికైనా ఏ గతి పడుతుందో చెప్పడానికి ఇది ఉదాహరణ' అన్న తాలిబన్ ప్రతినిధుల మాట ఇప్పుడు ప్రపంచంలో ప్రతిధ్వనిస్తున్న హెచ్చరిక. విపక్ష రిపబ్లికన్లతో పాటు స్వపక్ష డెమోక్రాట్లు, చివరకు సొంత పౌరుల నుంచి కూడా అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు విమర్శలు తప్పలేదు. వాటన్నిటి మధ్యే ఆయన తాజా అధికారిక ప్రకటన చేశారు. లక్షమంది అఫ్గాన్ పౌరులు, 6 వేల మంది అమెరికన్ సైనికులు సహా అంతా కలిపి 2.5 లక్షల మంది ప్రాణాలు కోల్పోయిన సుదీర్ఘ యుద్ధం... 2.3 లక్షల కోట్ల డాలర్లకు పైగా అమెరికా ఖర్చు చేసిన కళ్ళెదుటి యుద్ధం ముగిసింది. కానీ, కనిపించని కొత్త యుద్ధం మొదలైంది. ఆరంభం నుంచి అంతిమ ఘట్టం దాకా అనేకానేక వ్యూహాత్మక తప్పిదాల ఫలితమే ఈ మలి యుద్ధం. అమాయక అఫ్గాన్లు చేయాల్సి వచ్చిన హక్కుల యుద్ధం. తీవ్రవాదానికి అఫ్గాన్ అడ్డా కాకూడదని పొరుగునున్న భారత్ సహా పలు ప్రపంచ దేశాలు సాగించే రక్షణ, దౌత్య యుద్ధం. సొంత గడ్డ మీద ఉన్న సవాలక్ష తెగలతోనూ, ఇస్లామిక్ తీవ్రవాద సంస్థలతోనూ తాలిబన్లు చేయాల్సి ఉన్న అధికార సహవాస యుద్ధం. ఛాందసవాద మూర?త్వానికి మానవత్వం బలి కూకూడదని యావత్ మానవాళి చేయాల్సిన మహా యుద్ధం. పాత తప్పుల ఫలితంగా, భవిష్యత్ పరిణామాలను ప్రభావితం చేసే శక్తిని పాశ్చాత్య ప్రపంచం ఇప్పుడు చాలావరకు కోల్పోవడమే ఈ కొత్త యుద్ధంలోని కీలక కోణం. అమెరికా ఛత్రచ్ఛాయలోని కాలంలో భారత్ సైనిక జోక్యం చేసుకోకుండా పార్లమెంట్ మొదలు అనేక నిర్మాణాలు, అభివృద్ధి సాయాలు, దౌత్య సంబంధాలతో అఫ్గాన్ పౌరసమాజం మనసు గెలిచింది. ప్రజాస్వామ్య అఫ్గాన్ సర్కారుకు ఆఖరు దాకా మద్దతు నిచ్చింది. ఇప్పుడిక మారిన పరిస్థితుల్లో వ్యూహం మార్చుకోక తప్పదు. అనిశ్చిత అఫ్గాన్‌లో కొత్త తాలిబన్ పాలనను మొత్తంగా తోసిపుచ్చడం కన్నా సత్సంబంధాలు కొనసాగిస్తూ, వారిని దోవలోకి తెచ్చుకోవడమే ఇప్పటికి తెలివైన దౌత్యనీతి. అఫ్గాన్‌ను అమెరికా ఖాళీ చేసిన కొద్దిగంటలకే మంగళవారం భారత్ తొలిసారిగా తాలిబన్లతో చర్చలకు శ్రీకారం చుట్టింది. ఖతార్‌లోని భారత రాయబారి తాలిబన్ల అభ్యర్థన మేరకు దోహాలో వారి ప్రతినిధులను కలిసి, చర్చలు జరిపినట్టు కథనం. అఫ్గాన్ భూభాగాన్ని తీవ్రవాదానికి వినియోగించు కొనేందుకు అనుమతించరాదని చర్చల్లో భారత్ తెలిపింది. అదే సమయంలో మన పౌరులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు అనుమతించాలనీ కోరింది. అలాగే, అఫ్గాన్ పరిణామాల పై దృష్టి పెట్టేందుకు ప్రధాని మోదీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం గమనార్హం. అంతర్జాతీయంగా చట్టబద్ధత, ఆగిన విదేశీసాయం కోసం ఆరాటంతో తాలిబన్లు కూడా మెత్తటి కబుర్లు చెబుతున్నారు. కానీ, వివిధ ఇస్లామిక్ తీవ్రవాద సంస్థలతో సంబంధమున్న తాలిబన్లను ఎంతవరకు నమ్మాలనేది ఇప్పుడు ప్రపంచమంతటితో పాటు భారత్‌కూ ఉన్న సమస్యే. మరోపక్క తాలిబన్ల భయంతో వేలాది అఫ్గాన్ జనం పాకిస్తాన్‌కి తరలిపోతుండడం ఇంకో విషాదం. లక్షా 23 వేల మందికి పైగా పౌరులను అమెరికా దళాలు అఫ్గాన్ నుంచి తరలించినా, వివిధ దేశాల పౌరులు ఇంకా అఫ్గాన్‌లో చిక్కుబడి ఉన్నారు. వెరసి, అమెరికా మునుపెన్నడూ లేనంత సుదీర్ఘకాలం సాగించిన యుద్ధం అన్ని రకాలుగా విఫలమైంది. తీరని అవమాన భారమే మిగిలింది. తీవ్రవాదంపై మొదలుపెట్టిన యుద్ధాన్ని చివరకు తీవ్రవాదులకే సానుకూలమయ్యేలా ముగించి, సేనలు ఇంటిముఖం పట్టడం విరోధాభాస. శాంతి అంటే యుద్ధానికీ, యుద్ధానికీ మధ్య విరామం అంటారు. కొత్త యుద్ధానికి సిద్ధమవడం ఒక్కటే ఇప్పుడు ప్రపంచానికి మిగిలింది.

## ప్రయివేటీకరణ ఉన్మాదం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయివేటీకరణ తాండవం చేస్తోంది. జాతి సంపదనంతా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడితే కానీ కునుకు పట్టదన్నట్టు నయా ఉదారవాద ఉన్మాదాన్ని ప్రదర్శిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మడానికి ఒక ప్రత్యేక కార్యాచరణను ఇటీవలే నిస్సిగ్గుగా ప్రకటించిన కేంద్రం.. ఇప్పుడు గ్రామాలపైనా ప్రయివేటు కత్తి వేలాడదీసింది.

గ్రామ పంచాయితీలు స్వావలంబన సాధించాలంటే తమ పరిధిలో ఉన్న ఆస్తులను అమ్మేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని ఒత్తిళ్లకు తెరలేపింది. గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించడం, ఆ సభల్లో 12 కీలకాంశాలు చర్చించాలని సూచించింది. కేంద్రం నుంచి ఆదేశాలు అందిన తర్వాత నిర్వహించే మొట్టమొదటి గ్రామసభలోనే మానిటైజేషన్ ప్రక్రియ గురించి చర్చ చేయాలని నిర్దేశించడంలోనే కేంద్రం ఉబలాటమేంటో బోధపడుతుంది. ఆస్తిపన్ను, వృత్తిపన్ను, ఉమ్మడి ఆస్తులను లీజుకివ్వడం, సర్వీసు చార్జీలు విధించడం తదితర నగదీకరణ చర్యలపై నిర్ణయాలు చేయాలని కూడా పేర్కొంది.

కేంద్రం లెక్కలో 'ఒక మనిషి తన కాళ్లపై తాను నిలబడాలంటే తనను తాను వేరేవాళ్లకు అమ్మేసుకోవాలన్నమాట'. అది బానిస బతుకౌతుందే తప్ప సొంతకాళ్లపై నిలబడటం కాబోదు కదా. పంచాయితీలకు ఉన్న ఊరుమ్మడి ఆస్తులను అమ్మేస్తే ..వాటిని కొనుగోలు చేసిన ప్రయివేటు కంపెనీల సేవలో పునీతమవ్వడమే పంచాయితీల పనిగా మారే ప్రమాదముంది. ఈ పాటి ఇంగితం కేంద్రానికి లేకపోవడం సిగ్గుచేటు. ఊరుమ్మడి ఆస్తులుంటేనే వాటి నిర్వహణ కోసం పంచాయితీల అవసరం ఉంటుంది. ఇక ఆ ఆస్తులనే అమ్మేస్తే పంచాయితీల మనుగడేముంటుంది. ఇక స్వావలంబన ఎక్కడిది? షెడ్యూల్డు, అటవీ ప్రాంతాల్లో ఖనిజాలు, ఇతర వనరులను కొల్లగొట్టేందుకు ఇప్పటికే జిమ్మిక్కులకు పాల్పడుతున్న ప్రయివేటు కంపెనీలకు గ్రామాల్లోనూ కొనుగోళ్లకు వీలు కల్పిస్తే దృతరాష్ట్ర కౌగిలిలో బందీకావడమే అవుతుంది. మహాత్మ గాంధీ 'గ్రామ స్వరాజ్యం' కలలను కంటే మోడీ గ్రామాలను బానిసత్వంలోకి నెడుతున్నారు.

ఇంతకాలమూ నయా ఉదారవాద విధానాలకు వత్తాసు పలికిన ఆర్థిక వేత్తలు సైతం జాతీయ మానిటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపి) పట్ల అభ్యంతరాలను, వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారంటే బిజెపి ప్రభుత్వం ఎంతటి వినాశనానికి తెరదీసిందో అర్థం చేసుకోవచ్చు. బంగారు గుడ్లు పెట్టే బాతును అత్యాశకు పోయి బలి తీసుకున్న కసాయి తరహాలో జాతి సంపదను ఇలా గంపగుత్తగా కార్పొరేట్ కంపెనీలకు బలిపెడితే భవిష్యత్ తరాలకు మిగిలేదేమిటన్న ఆర్థిక వేత్తల ప్రశ్న సహేతుకమైనదే. అయితే కేంద్రం నుంచి ఈ ప్రశ్నకు సమాధానాన్ని ఆశించలేం. ఎందుకంటే మోడీ సర్కార్ దృష్టిలో ప్రభుత్వ ఆస్తులను నిర్వహించాల్సింది వ్యాపారవేత్తలు కాని ప్రభుత్వం కాదుకదా!

పంచాయితీలంటే కేవలం లాభాలు దండుకునేందుకు ఏర్పాటు చేసిన సంస్థలు కాదని, ప్రజలకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన సంస్థలన్న సంగతి మోడీ ప్రభుత్వం మరిచిపోయింది. ఈ నేపథ్యంలో కేంద్రం చెంప చెల్లుమనేలా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ జాతీయ మానిటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపి) పట్ల తీవ్ర వ్యతిరేకత తెలిపారు. ఇది ఆహ్వానించదగ్గ పరిణామం.

కేంద్ర వినాశకర ఎత్తుగడలను తుత్తునీయులు చేయాలంటే మిగిలిన రాష్ట్రాలు కూడా ఎన్ఎంపిని వ్యతిరేకించాలి. పంచాయితీల స్వావలంబన పేరుతో మోడీ సర్కార్ ప్రతిపాదించిన గ్రామాల మానిటైజేషన్ విధానాన్ని తిరస్కరించాలి. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించే రాజ్యాంగ బద్ధ బాధ్యత నుండి తప్పుకునే కుతంత్రం కూడా కేంద్ర ప్రతిపాదనలో దాగుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. గ్రామ సచివాలయాలు ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసేందుకు కృషి చేస్తున్నామంటున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తీరును నిరసించాలి. పంచాయతీరాజ్ శాఖకు కేంద్రం పంపిన ప్రతిపాదనలను తిరస్కరించి గ్రామాల్లోని ఉమ్మడి సంపదను పరిరక్షించుకోవాలి. కేంద్ర వినాశకర విధానాలకు వ్యతిరేకంగా విశాల పోరాటాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలి.

## భారత్ మేల్కొనాల్సిన సమయం ఇదే!



చైనా, పాకిస్తాన్ మన సరిహద్దుల్లో ప్రమాద ఘంటికలు మోగిస్తున్న నేపథ్యంలో అణ్వాయుధాలను సైతం 'మొదటగా ప్రయోగించం' అనే విధానాన్ని భారత్ ఇప్పటికైనా వదిలేయాలన్న ఆలోచనలకు బలం చేకూరుతోంది. లద్దాఖ్ అనుభవాల తర్వాత భారత్ యుద్ధంలో నేరుగా చైనాను ఢీకొట్టే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో భారత అణు విధానం ఎలా ఉండాలి? సంప్రదాయ రీతుల్లోనూ పీఎల్ఏ ఎత్తులకు పై ఎత్తులు వేయడం ఎలా? పీఎల్ఏ తరహాలో భారత మిలటరీలో సంస్కరణలు చేపట్టడం ఎలా? రక్షణ పరంగా ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకడంలో ఆలస్యం జరిగేందుకు వీల్లేదు. చైనాతో లద్దాఖ్ లడాయి ఇంకా ముగియలేదు. అక్కడ సుమారు వెయ్యి చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిన పొరుగు దేశం మన మిలటరీ శక్తి సామర్థ్యాలను పరీక్షకు నిలపడమే కాకుండా... అణ్వస్త్ర నిరోధకతపై భారత విదేశాంగ విధానంలోని డొల్లతనాన్నీ బట్టబయలు చేసింది. ఆ మాటకొస్తే భారత్ అణ్వాయుధాలు తనకో లెక్కే కాదన్న చందంగా చైనా వ్యవహరిస్తోంది. 1998 మే 11, 13 తేదీల్లో భారత్ వరుసగా ఐదు అణు పరీక్షలు నిర్వహించిన సందర్భాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది. అప్పట్లో ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్‌కు ఒక లేఖ రాశారు. చైనా, పాకిస్తాన్ కుమ్మక్కై అణు పరీక్షలు నిర్వహిస్తున్న కారణంగానే భారత్ కూడా అణు పరీక్షలు నిర్వహించాల్సి వచ్చిందని ప్రస్తావించడమే కాకుండా... భారత్ ముందస్తు అణ్వస్త్ర ప్రయోగం చేయదని హామీ కూడా ఇచ్చారు. ఈ విధానాన్ని ప్రస్తుత పరిణామాలకు అన్వయించుకుంటే... ముందుగా చైనా దాడి చేస్తేనే మనం ప్రతిదాడికి పాల్పడగలం. అయితే ఈ ప్రతిదాడులు జల, వాయు, భూతల మార్గాల్లో ఏదైనా కావచ్చు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ రెండు వైపుల నుంచి యుద్ధం చేసే పరిస్థితి లేదు. అగ్ని-5 ద్వారా భూతలంపై నుంచి చైనాపై అణుదాడి చేయవచ్చు కానీ.. ఈ క్షిపణి ఇంకా రక్షణ దళాల సేవకు సిద్ధంగా లేదు. సముద్రమార్గం గుండా దాడి చేసేందుకు భారత్ సొంతంగా తయారు చేసుకున్న ఐఎన్ఎస్ అరిహంత్‌పై ఆధారపడాల్సి ఉంటుంది. దీనికి సాయంగా పనిచేసే ఐఎన్ఎస్ అరిఘాత్‌ను కే-4 జలాంతర్గాములను ఉపయోగించి చైనాకు 3,500 కిలోమీటర్ల దూరం నుంచి ఢీకొట్టాలి. కానీ కే-4ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ప్రతిదాడులు చేసే సన్నద్ధత కరువైన నేపథ్యంలో భారత్ తన 'నో ఫస్ట్ యూజ్ పాలసీ'లో మార్పులు చేసుకోవాలని కొందరు రక్షణ రంగ విశ్లేషకులు భావిస్తున్నారని మాజీ జాతీయ భద్రతా సలహాదారు శివశంకర్ మీనన్ కొన్నేళ్ల క్రితం రాసిన పుస్తకంలో పేర్కొన్నారు. అణ్వాస్త్రాల నిరోధానికి కాకుండా యుద్ధాన్ని గెలిచే ఆయుధాలుగా భారత్ పరిగణించాల్సిన సమయం ఇదేనని, తద్వారా సంప్రదాయ యుద్ధరీతుల్లో చైనా కంటే తక్కువ అన్న న్యూనతాభావాన్ని పూరించుకోవచ్చునన్నది వీరి విశ్లేషణ. అణ్వాయుధ దేశాలు యుద్ధానికి దిగే పరిస్థితి లేదని అనుకుంటే భారత్, చైనా మధ్య యుద్ధం జరగనే జరగదు. ఒకవేళ జరిగితే సరిహద్దుల వద్ద పరిమిత స్థాయిలోనే ఉంటుంది. కానీ ఈ అంచనాపై సరైన విశ్లేషణ జరగలేదు.

**ఎవరి శక్తి ఎంత?**

భారత్ విషయాన్ని విశ్లేషించే ముందు ప్రపంచంలోని అణ్వాయుధ దేశాల పరిస్థితి ఒక్కసారి తెలుసుకుందాం. 1950లలో సంప్రదాయ యుద్ధంలో అమెరికా మిలటరీపై సోవియట్ యూనియన్‌దే పైచేయిగా ఉండేది. సాంకేతిక పరిజ్ఞానం విషయంలో కొంచెం వెనుకబడే ఉన్నప్పటికీ వాసి కంటే రాశి మేలన్న అంచనాతో సోవియట్ యూనియన్ ఉండేది. నాటి అమెరికా అధ్యక్షుడు డ్వైట్ ఐసెన్ హోవర్ సోవియట్ యూనియన్‌తో ట్యాంకులు, గన్నుల విషయంలో పోటీపడలేదు. బదులుగా వ్యూహాత్మక అణ్వాయుధాలతో యూరప్‌లో సోవియట్ యూనియన్‌కు చెక్ పెట్టగలిగారు. శక్తిమంతమైన అణ్వాయుధాలు ఉండటంతో అమెరికా మాట చెల్లుబాటైంది కూడా. సోవియట్ యూనియన్ అణ్వాయుధ ప్రతిదాడికి పాల్పడితే భారీ అణ్వాస్త్రాలతో దానిపై దాడి చేయాలన్న 'న్యూలుక్' వ్యూహంతో అమెరికా వ్యవహరించింది. 1970లకు వచ్చేసరికి సోవియట్ యూనియన్ సాంకేతిక పరిజ్ఞానాలు, వ్యూహాత్మక అణ్వాయుధాల విషయంలో అమెరికాకు సమానంగా ఎదిగింది. దీంతో అమెరికా అణ్వాయుధాలు, సంప్రదాయ క్షిపణుల మేళవింపుతో శత్రువుకు చెక్ పెట్టాలన్న 'సెకెండ్ ఆఫ్‌సెట్' పాలసీని ఆచరణలో పెట్టింది. కానీ ఇటీవలి కాలంలో చైనా కూడా తనదైన రీతిలో అమెరికాతో ప్రచ్ఛన్న యుద్ధం చేస్తోంది. తైవాన్ జలసంధి, దక్షిణ చైనా సముద్రాల్లో ఇరుపక్షాలు నిత్యం మోహరించి ఉండటం ఇందుకు ఉదాహరణ. ఈ రెండు ప్రాంతాల్లోనూ నౌకల సురక్షిత ప్రయాణానికి గస్తీ కాస్తున్న అమెరికా ఏ క్షణంలో చైనా గీసిన గీతను దాటుతావో అన్న ఆందోళనతో పనిచేస్తోంది. సంప్రదాయ యుద్ధంలో చైనాను ఢీకొట్టి గెలవడంపై అమెరికాకూ కొన్ని సందేహాలు ఉన్నాయి.

**హద్దుల నిర్ణయానికి సంప్రదింపులు...**

బైడెన్ అధికారం చేపట్టిన నాటి నుంచి అమెరికా చైనాతో సంప్రదింపులు జరిపేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. చైనా సెంట్రల్ మిలిటరీ కమిషన్ సీనియర్ వైస్ ఛైర్మన్ జనరల్ షూ కిలియాంగ్‌ను కలిసి ఎవరి పరిధి ఎంతవరకో నిర్ణయించుకునేందుకు అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ప్రయత్నిస్తున్నారు. అయితే ఈ సమావేశానికి చైనా ససేమిరా అంటోంది. తైవాన్, దక్షిణ చైనా సముద్రాల్లో ఈ అసందిగ్ధ పరిస్థితులు కొనసాగితే ఆసియన్ దేశాలకూ ముప్పే. అందుకే ఈ దేశాలు కొంచెం వెనక్కు తగ్గాల్సిందిగా అమెరికా మిలటరీకి విజ్ఞప్తి చేశాయి కూడా.

అమెరికా పరిస్థితి ఇలా ఉంటే... అమెరికా వద్ద ఉన్న భారీ అణ్వాయుధ సంపత్తి, ముందస్తు వాడకానికి వెనుకాడని అమెరికా వైఖరిపై చైనా ఆందోళన చెందుతోంది. ఈ కారణంగానే అణ్వాయుధాల తగ్గింపునకు అమెరికా, రష్యా చేసుకున్న ఒప్పందం 'స్టార్ట్'లో భాగస్వామి అయ్యేందుకు చైనా నిరాకరిస్తోంది. తమ అణ్వాయుధాలు తక్కువే కాకుండా చిన్నవని చెబుతూనే చైనా ముందస్తు అణ్వాయుధ ప్రయోగమన్న విధానాన్ని మార్చుకునేందుకూ తటపటాయిస్తోంది. ఫలితంగా మరిన్ని వ్యూహాత్మక ఆయుధాలను సముపార్జించుకోవడంతోపాటు అణ్వాయుధ నిరోధ విధానాన్ని అడ్డుగా పెట్టుకుని అమెరికా దుందుడుకు చర్యలకు పాల్పడకుండా నియంత్రించాలని చైనా భావిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా 'నో ఫస్ట్ యూజ్' పాలసీని వదిలేయాలన్న ఆలోచనకు బలం చేకూరుతోంది. కానీ మనం ముందుగా అణ్వాయుధాలను ప్రయోగించే అవకాశమూ ఉండదు. హెచ్చరించడం కోసమైనా చైనా తన ఆయుధసంపత్తిని వాడటం మొదలుపెడితే అది మనకు ఆత్మహత్యా సదృశ్యమవుతుంది. అలాగని పరిమిత స్థాయిలో సంప్రదాయ యుద్ధంలోనూ మనం చైనాను ఢీకొట్టే పరిస్థితి లేదు.

**సశేష ప్రశ్నలు బోలెడు...**

చైనాతో అటు సంప్రదాయ రీతుల్లో, ఇటు అణ్వాయుధాలతో సరితూగని ప్రస్తుత పరిస్థితుల్లో ఆ దేశాన్ని ఎదుర్కొనే విషయంలో ఎన్నో ప్రశ్నలు సశేషంగానే మిగిలి ఉన్నాయి. అణ్వాయుధాలను యుద్ధ నివారణకు పావుగా వాడటం ఎలా? భారత అణు విధానం ఎలా ఉండాలి? అణ్వాయుధ నిరోధ విధానం విఫలమైన నేపథ్యంలో అగ్ని%--%5, అణ్వాయుధ క్షిపణులతో కూడిన జలాంతర్గాముల పాత్ర ఏమిటి? సంప్రదాయ రీతుల్లోనూ పీఎల్ఏ ఎత్తులకు పై ఎత్తులు వేయడం ఎలా? పీఎల్ఏ తరహాలో భారత మిలటరీలో సంస్కరణలు చేపట్టడం ఎలా? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకడంలో ఆలస్యం జరిగేందుకు వీల్లేదు. లద్దాఖ్, అరుణాచల్ ప్రదేశ్‌లలో ఆక్రమించుకున్న భూభాగాలను సుస్థిరం చేసుకునేందుకు చైనా ప్రయత్నించే అవకాశం లేకపోలేదు. ఇంకోవైపు పాకిస్తాన్ మనకంటే ఎక్కువ అణ్వాయుధాలను కలిగి ఉన్నట్లు వస్తున్న సమాచారం ఏమంత మంచిది కాదు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు తరువాత చైనా, పాక్ మధ్య మిలటరీ పరమైన బంధం దృఢమైంది. ఒకవేళ భారత్ చైనాల మధ్య యుద్ధమంటూ వస్తే... పాకిస్తాన్ అనుకోని అతిథిలా రంగంలోకి దిగినా ఆశ్చర్యం లేదు. ఉత్తర దిక్కునే కాదు.. పశ్చిమంలోనూ భారత్ పరిస్థితి కష్టతరమవుతోందనేది సత్యం. ఇది భారత్ మేల్కొనాల్సిన సమయం.

# టిఆర్ఎస్ పార్టీ పటిష్ఠతే లక్ష్యం

**మోమిన్ పేట్ మండల పార్టీ అధ్యక్షుడు నాసన్పల్లి నర్సింహారెడ్డి**



వికారాబాద్ బ్యూరో 06 సెప్టెంబర్ ప్రజాపాలన : టిఆర్ఎస్ పార్టీ పటిష్ఠతే లక్ష్యంగా గ్రామ కమిటీలను నియమిస్తున్నామని మోమిన్ పేట్ మండల పార్టీ అధ్యక్షుడు నాసన్పల్లి నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మోమిన్ పేట్ మండల పరిధిలోని అమ్రాది కలాన్ గ్రామంలో గ్రామ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ జెండాను, సంక్షేమ పథకాలను గడప గడపకు చేర్చాలని పిలుపునిచ్చారు. ప్రజోపయోగ సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకం దేశంలో కీర్తిస్తూ తమ రాష్ట్రాలలో అమలు చేసేందుకు కార్యాచరణ ప్రారంభించారని గుర్తు చేశారు. అమ్రాది కలాన్ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షునిగా పోతిగారి సంగమేశ్వర్, ఉపాధ్యక్షునిగా నాగభూషణం, ఎస్సీ. సెల్ అధ్యక్షునిగా దండి రాగివెల్లు, ఉపాధ్యక్షునిగా వనంపల్లి చంద్రశేఖర్, మైనారిటీ సెల్ అధ్యక్షునిగా దూదేకుల ఇబ్రాహిం, ఉపాధ్యక్షునిగా ఛోటు మియా, బిసి సెల్ అధ్యక్షునిగా పడమటి వీరణ్ణ, ఉపాధ్యక్షునిగా ఈడిగి వీరణ్ణ, యువజన అధ్యక్షునిగా ఆర్.విజయ్ కుమార్, ఉపాధ్యక్షునిగా గొల్ల శ్రీనివాస్ లను నియమించామని స్పష్టం చేశారు. బాధ్యతలు తీసుకున్న ప్రతి కార్యకర్త పార్టీ శ్రేయస్సు కొరకు కృషి చేయాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బి.విజయ్ కుమార్, విఠల్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



మేడిపల్లి, సెప్టెంబర్6 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లో ఎన్నికల ముందు గత కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడిన రామ్ శంకర్ నగర్ రక్త మైసమ్మ దేవాలయం ఎదురుగా ఉన్న కాలనీలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు వారికి ఇచ్చిన వాగ్దానంతో జలమండలి అధికారులతో మాట్లాడి కొత్త పైపులైన్ వేయించడం జరిగింది. ఈ మేరకు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి మంచినీటి పైపులైన్లు ప్రారంభించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న అందుకు కాలనీవాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులు, సాయినాథ్, గోవర్ధన్, సంపత్ చారి, వెంకటేష్, బాబు, కృష్ణ, వారితో పాటు బిజెపి నాయకులు రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావు, బీరప్ప, రేవు నరసింహ, పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఆనందరావు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పువ్వాడ



మధిర సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంసిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎర్రుపాలెంలో అధికారిక కార్యక్రమాలు ముగించుకుని తిరుగుప్రయాణంలో సిరిపురం ప్రభుత్వ పాఠశాలలో ఆగారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. మద్యాహన భోజనం పై విద్యార్థులను ఆరా తీశారు. టాయిలెట్స్, త్రాగునీరు వసతులు, పాఠశాల విద్యార్థులు హాజరు పట్టిక, హాజరు శాతం ను ప్రధానపాధ్యాయుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో టైల్స్ పగిలిపోవడం గుర్తించిన మంత్రి తక్షణమే బాగుచేయలని ఆదేశించారు. వారి వెంట జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ , జిల్లా కలెక్టర్ %ఎ్రా% గౌతమ్ తదితరులు ఉన్నారు..

## బుగ్గ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం



వికారాబాద్ బ్యూరో 06 సెప్టెంబర్ ప్రజాపాలన : శ్రావణ మాసం చివరి సోమవారం దృష్ట్యా బుగ్గరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు సూర్యపేట ఆత్మలింగం, సూర్యపేట మల్లకార్జున్ ఆధ్వర్యంలో పూజా కైంకర్యాలు, కళ్యాణ ఉత్సవాన్ని, రుద్రభిషేకం నిర్వహించారు. మహిళా భక్తులు, భక్తాగ్రేసరులు బుగ్గ రామలింగేశ్వర స్వామి కళ్యాణాన్ని చూసి తరించారు. ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి వేద మంత్రోచ్ఛారణలతో ఆరయ ప్రాంగణమంతా ప్రతిధ్వనించింది. సూర్యపేట ఆత్మలింగం పుణ్య దంపతులు రుద్రాభిషేకం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు నారాయణ సేవ (అన్నదానం) కార్యక్రమం కొనసాగించారు.

## బోనకల్ మండల సిపిఎం గ్రామ శాఖల ఎన్నిక




బోనకల్లు సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో మహాసభలు జరిపి నూతన పార్టీ శాఖా కార్యదర్శి లను ఎన్నుకోవడం జరిగింది. తుటికుంట్ల(1) గ్రామ శాఖ కార్యదర్శిగా పాపినేని వెంకట్రావు, తుటికుంట్ల(2)పాపినేని రవేష్,లక్ష్మీపురం గుడ్డురి వెంకటనర్సయ్య, గోవిందపురం ఎల్(1)%% లక్షణరావు, గోవిందపురం (2)కోటా కాటయ్య, మహిళ శాఖ నల్లమోతు వాణి, గార్లపాడు శాఖ -తాతా వీరయ్య, రామా పురం కొమ్మినేనినాగేశ్వరరావుశాఖ, రావినూతల(1)వ శాఖ మందా వీరభద్రం, (2)వశాఖ డాక్టర్ కొంగర గోపీ , మహిళ శాఖ గుగులోత్ శారద,పెద్దబీరవల్లి శాఖ పెద్దప్రోలు కోటేశ్వరరావు, నారాయణపురం రామన అప్పారావు, జానకి పురం కె.కోటేశ్వరరావు, చిన్నబీరవల్లి దొంతబోయిన రమేష్,రాపల్లి గంగదేవుల నరసింహ,బ్రాహ్మణ పల్లి గంగసాని రాఘవరావు, కలకోట వెంగల ఆధామ్, రాయన్నపేట వీరంకి శ్రీ హరి,మోటామర్రి పిక్కేల సీతారాములు,ఆళ్ల పాడు బండి చిన్న నాగేశ్వరరావు, గోవిందపురం (ఏ) బోడిపుడి వెంకటేశ్వరరావు, బోనకల్లు శాఖ తెల్లాకుల శ్రీనివాసరావు,చిరునోముల నిమ్మల రామారావు,చొప్పకట్లపాలెం చలమల అజయ్ కుమార్, ముష్టికుంట్ల(1)పిల్లలమర్రి నాగేశ్వరరావు, ముష్టికుంట్ల(2)వశాఖ బొడ్డుపల్లి కోటేశ్వరరావు, ముష్టికుంట్ల(3)వ శాఖ షేక్ నజీర్,ఈ శాఖల మహాసభ లలో వివిధ గ్రామాల్లో బాధ్యులు ప్రజాప్రతినిధులు సీపీఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పోతినే ని సుదర్శన రావు,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు,మధిరడివిజన్ సీపీఎం ఇంచార్జ్ చింతలచెర్వు కోటేశ్వరరావు, సిపిఎంబోనకల్ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, మాజీఎంపీపీ లు తుళ్లూరు రమేష్ ,చిట్టిమోతు నాగేశ్వరరావు, ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత,సీపీఎం సీనియర్ నాయకులు మాధినేని నారాయణ,యనమద్ది సత్యం,కిలారు తిరపతయ్య,పిల్లలమర్రి వెంకటేశ్వరరావు,గుగులోతు పంతులు,బుక్యా జాలు,కోటవెంకటి,చలమల హరికిషన్,తాతా వెంకయ్య,కొంగరవెంకట నారాయణ ,నిమ్మతోట ఖాన తదితరులుపాల్గొన్నారు.

## రావినూతల ఉన్నత పాఠశాలలో మాస్కుల వితరణ



బోనకల్లు,సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్లు మండలంరావినూతల ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం పురస్కరించుకొని లైన్స్ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు మాస్కులను ఇవ్వడం జరిగింది లైన్స్ క్లబ్ సభ్యులైన శ్రీ మెడిశెట్టి మదన్మోహన్ శ్రీ గుంటుపల్లి దివాకర్ గుప్తా శ్రీమతి తేజస్విని మరియు రావినూతల ఉన్నత పాఠశాల హిందీ పండిట్ ఎండి గౌస్ ఉద్దీన్ ద్వారా మాస్కులను విద్యార్థులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు కే సైదులు పి ఈ టి నారాయణ రావు విద్యార్థులు పాఠశాల సిబ్బంది లైన్స్ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్ అండ్ బి రోడ్లు బాగు చేయించాలి

**వికారాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్**



వికారాబాద్ బ్యూరో 06 సెప్టెంబర్ ప్రజాపాలన : భారీ వర్షాల కారణంగా నాసిరకమైన ఆర్ అండ్ బి రోడ్లు అన్నీ ధ్వంసం అయ్యాయని వికారాబాద్ నియోజకవర్గ యుజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ కూడలిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని రోడ్లు అన్నీ భారీ వర్షాలతో పాడవడంతో ప్రజలు గాయాలపాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రోడ్లు నిర్మాణం చేపట్టారని విమర్శించారు. వాహనదారులు, బాటసారులు వరద ఉధృతితో తెగిన రోడ్లతో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని స్పష్టం చేశారు. తెగిన రోడ్లకు సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు రోగాల బారిన పడితే తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్లు బాగు చేసి యధావిధిగా రాకపోకలు సాగేలా చూడాలని సూచించారు. రోడ్లు బాగు చేయలేని పక్షంలో వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ సేవలకు గుర్తింపు



రామచంద్రాపురం, ప్రజాపాలన ప్రతినిధి : శ్రీ శ్రీ మహంకాళి విశ్వకర్మ సంఘం రామచంద్రపురం అధ్యక్షులు, పటాన్ చెరు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి కరోనా కాలంలో కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున ప్రజలకు అందించిన వివిధ సేవలను గుర్తించి ఆదివారం రోజు చిదంబరం నటరాజ కళా నిలయం రజతోత్సవ వేడుకలు తెలంగాణ సారస్వత పరిషత్ అబిడ్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రజలకు అందించిన వివిధ సామాజిక సేవలను గుర్తిస్తూ కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి కి కేంద్ర అధికార ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీ డాక్టర్ ఎస్ వేణుగోపాల చారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ అవార్డు అందుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి స్ఫూర్తి అందిస్తుందని ఫౌండేషన్ పై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు ఆత్మవిశ్వాసంతో, బాధ్యతతో నిర్వర్తిస్తామని అన్నారు. సేవలో వుండే సంతృప్తి మానసిక పునరుత్తేజానికి నాంది పలుకుతుందని, తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు వుంటాయన్నారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి నాట్య గురువు ఫౌండర్ చిదంబరం, సెక్రెటరీ మంజులకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## ఉదయ కీర్తన చిట్ ఫండ్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ బ్యూరో 06 సెప్టెంబర్ ప్రజాపాలన : కలల సాకారానికి ఆర్థిక వనరులు అత్యంతావశ్యకమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. నిరుద్యోగ సమస్యను స్వయం ఉపాధితో తీరుస్తూ ఇతరులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం అభినందనీయమని ప్రశంసించారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎంఆర్పి పెట్రోల్ బంక్ సమీపంలో ఉదయ కీర్తన చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ అంతయ్యపల్లి పాండు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. ఉదయ కీర్తన చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మాట్లాడుతూ.. వికారాబాద్ ప్రజలకు నాణ్యమైన నిరంతర సేవలు అందించడమే లక్ష్యంగా ఉదయ కీర్తన చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నూతన ఖాతాదారులకు ఏజెంట్ మిత్రులకు శ్రేయోభిలాషులకు సమస్త ప్రజానీకానికి హృదయపూర్వక నమస్సుమాంజలులు తెలిపారు. ఆర్థిక అవసరాలకు అనుకూలంగా వివిధ రకాల చిట్లను అందుబాటులో ఉంచామని వివరించారు. మీ కలలను సాకారం చేసుకునేందుకు ఉదయ కీర్తన చిట్ ఫండ్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయ కీర్తన చిట్ ఫండ్స్ మేనేజ్మెంట్ సభ్యులు మహబూబ్ ఖాన్, శేఖర్, ప్రశాంత్, కరుణాకర్, శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అత్యుత్తమ సేవలకు ఘనంగా సన్మానం

**జర్నలిస్ట్ డే సందర్భంగా విలేకరుల కు జ్ఞాపికలు బహుకరించిన వాసవి క్లబ్**



మంచిర్యల బ్యూరో, సెప్టెంబర్ 06, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లాలో అత్యుత్తమైన సేవలు అందిస్తున్నా జర్నలిస్టులను సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జర్నలిస్ట్ డే సందర్భంగా మంచిర్యాల వాసవి క్లబ్ నేతృత్వంలో విలేఖరుల ను ఘనంగా సన్మానం చేసి ,జ్ఞాపికలు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ కమిటీ పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కాచం సతీష్, కేశెట్టి వంశీకృష్ణ లు మాట్లాడుతూ విలేఖరులు స్వచ్ఛందంగా ప్రజాస్వామ్యం లో తమ పాత్ర పోషింస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్న నేడు సోసేల్ మీడియాలో ఎన్ని వదంతులు వచ్చినా వాస్తవాల గుట్టు విప్పేది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నే అని అన్నారు. విలేఖరులు రాసిన వార్తలను మాత్రమే ప్రజలు నమ్మకం కలిగి ఉంటారని , ప్రతి విలేఖరి వాస్తవాలను ప్రతిబింబించాలని చూసించారు. రాజ్యాంగంలో నాలుగో స్టంబం గా ఉన్న మీడియా రంగం ఆదరణ కోల్పోతుందని అన్నారు. దీనిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రజలపై , రాజ్యాంగ సంస్థల పై ఉందని అన్నారు. ఆరోగ్య కరమైన మీడియా ను అందరూ ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ మాజీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్తో పాటు అక్షరం దినపత్రిక మంచిర్యాల జిల్లా బ్యూరో,సీనియర్ జర్నలిస్టు కలువల శ్రీనివాస్,ఇతర దినపత్రికల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాండ్ల గణేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చెర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం తేదీ సెప్టెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి. ఇబ్రహీంపట్నం యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమాండ్ల గణేష్ ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన విషయం తెలిసిందే సోమవారం గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చెర్మెన్ బిలకంటి శేఖర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ట్రస్ట్ తరపున రూ 50,000/- లు వారి పిల్లల చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు జోగి రెడ్డి,వార్డు సభ్యులు ఉమారాని అలెగ్జాజందర్, మేకం శంకర్,కరొబార్ మహేందర్ జై భీమ్ యూత్ సభ్యులు ప్రశాంత్, విక్రాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు




మధిర సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీఅవిశ్రాంత అక్షర కర్షకుడు అలుపెరుగని కలం కార్మికుడు. విలేఖరంటే లక్ష్య సాధనలో గురితప్పని విలుకారుడువిత్తుని మొలకెత్తించడానికి రైతు తన శ్రమను ధార పోసినట్లు వార్తను సేకరించడానికి విలేకరి తన సర్వ శక్తులు ఉపయోగిస్తాడు..అక్షరానికి జీవం ఇవ్వడానికి కవి ప్రసవ వేదన పడినట్లు వార్తను వెలిగించడానికి విలేకరి లోలోపల దగ్ధం అవుతుంటాడుశాంతిభద్రతల రక్షణకు పోలీసులు నిరంతరం శ్రమించినట్లు వార్తా విశేషాల సేకరణలో విలేకరి నిత్యం దర్యాప్తు చేస్తుంటాడు.మాఫియా ఆగడాలను అరికట్టేందుకు నేర పరిశోధన విభాగం పని చేసినట్లు చీకటి రాజ్యం గుట్టు రట్టు చేయడానికి విలేకరి సాహస వీరుడు అవుతాడు. ఉద్యమాలపై ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపు తుంటే మూల కారణాలకు విశ్లేషకుడై ఆవిష్కరిస్తాడు ఎండ, వాన, కొండా, కోనా అన్ని తన వృత్తికి వార్తా విశేషాలే... వరద, బురద సునామి, బినామీ అన్ని తన తన కలానికి పరిశోధనాంశాలే.. నేరాలు,-ఘోరాలు, వేషాలు మోసాలు అన్ని తన కెమెరాకు బందీలే..వార్తా సేకరణలో విలేకరి ఒక్కోసారి సాలెగూడులో చిక్కుకున్న శలబమౌతాడు...ఒక్కోసారి యుద్ధ క్షేత్రంలో తెగువ చూపిన యోధుడ వుతాడురాత్రింబవళ్లు భూభ్రమనం జరుగుతుంటే దివారాత్రులు వార్తా సేకరణలో విలేకర్ల పరిభ్రమణం జరుగుతుందివిలేకరులు రాకపోతే ఎంత పెద్ద సభ అయినా వార్తల్లో వెలగదు..విలేకరులు లేకపోతే ఎంత ఎత్తు ప్రపంచం ఆయినా లోకానికి తెలియదు.. ప్రజలకు, వాస్తవాలకు వారధి అతడు...పత్రికలకు, వార్తలకు సారధిఅతడు జయహోవి లేకరి. వార్తయిక శ్రమజీవిజర్నలిస్ట్ డే శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు వాసిరెడ్డి రామనాథం హనుమంతరావుర్ కాంగ్రెస్ నాయకులు కిషోర్ దా రా బాలరాజు హనుమంతరావు సిపిఎం నాయకులు నరసింహారావు సిపిఐ నాయకుల్లు బెజవాడ రవిమధిర సేవా సమితి అధ్యక్షుడు ప్రసాద్ మాజీ శివాలయంం చైర్మన్ శ్రీనివాస రావు ఇరుకుల్ల బాలకోటి కిరణ్ జ వాజి దిఆనందరావు మొండి తోక సుధాకర్ టిఆర్ఎస్ నాయకులు పలువురు ప్రముఖునాయకులు జర్నలిస్ట్ అందరకు శుభాకాంక్షలు తెలిపారు



## ప్రతి మనిషికి వ్యాక్సిన్ ముఖ్యం: నెల్లికుదురు సర్పంచ్ యాదగిరి రెడ్డి

నెల్లికుదురు, సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల గ్రామస్తులందరికి వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నప్పుడే వేయించడమే లక్ష్యంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు నెల్లికుదురు సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం చేత పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వేద కిరణ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ భవనం లో మొదటి,రెండవ డోసులు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామస్తులందరూ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన రెండు సబ్ సెంటర్లకు సంబంధించిన వైద్య సిబ్బంది, ఆశాలు, అంగన్వాడి టీచర్లతో పాటు తమ పాలకవర్గ సభ్యులు కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాక్సిన్ కార్యక్రమమును విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండ్లపల్లి యాకన్న, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## నీలాద్రిశ్వర స్వామిని దర్శించుకున్న మధిర రామాలయ చైర్మన్

మధిర సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా, బంజర మండలం, నిలాద్రి గ్రామంలో వేంచేసి ఉన్న నీలాద్రిశ్వర స్వామిని ఈరోజు దర్శించుకున్న మధిర రామాలయం చైర్మన్ దొడ్డ మురళి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మెంబర్లు, ఆలయ ఈవో మధిర రామాలయ చైర్మన్ దొడ్డ మురళి ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర రామాలయ ధర్మకర్త మండలి సభ్యులు ఆవుల రామకృష్ణ, బాణాల శంకరచారి, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే టిఆర్ఎస్ పార్టీకి అండ



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మంచాల మండలం పరిధిలో దాద్ పల్లి గ్రామంలో నూతన కమిటీ ఎన్నిక సోమవారం రోజు మంచాల్ మండల్ దాత్పల్లి గ్రామం లో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశానుసారం మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడిపల్లి. పరమేష్ మాజీ గ్రామ ప్రధాన కార్యదర్శి నేనావత్ రాజేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .నర్సింగ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మ లాంటివాళ్ళు కార్యకర్తలే పార్టీకి బలం అంటూ కార్యకర్తలు లేనిదే పార్టీ లేదు అంటూ అదే విధంగా ఎమ్మెల్యే చేసే అభివృద్ధి పనుల గురించి తెలియజేస్తూ వారి ఆధ్వర్యంలో దాత్పల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ వార్డ్ నెంబర్లు మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అదేవిధంగా మాజీ వార్డ్ నెంబర్లు కార్యకర్తలు గ్రామనాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

టిఆర్ఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

టిఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షుడు. నేనావత్ రాజేందర్గ్రామ ఉపాధ్యక్షుడు. సిద్ధగొని సతీష్ గౌడ్,రమావత్ బిచ్చ,మంటి యాదగిరి.. ప్రచార కార్యదర్శి. జాటోత్ రాజు కోశాధికారి. నేనావత్ .శ్రీరామ్ ప్రధాన కార్యదర్శి. పాలకూర వెంకటేష్ గౌడ్. కార్యనిర్వాహక కార్యదర్శి. కావేటి అశోక్ జనరల్ సెక్రెటరీ పాలకూర లక్ష్మయ్య.

## ఘనంగా ప్రెస్ క్లబ్ భద్రాద్రి నాలుగవ వార్షికోత్సవం వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం, భద్రాచలం టౌన్ ప్రజా పాలన ప్రతినిధిప్రెస్ క్లబ్ భద్రాద్రి వార్షికోత్సవ వేడుక వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే ని సోమవారం భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా భద్రాచలం సీఐ స్వామి గారు హాజరై ప్రసంగించారు. సమాజసేవలో పాత్రికేయుల పాత్ర ప్రశంసనీయమన్నారు. జర్నలిస్టులు మరింత అంకితభావంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ భద్రాద్రి వ్యవస్థాపకులు, సీనియర్ పాత్రికేయులు తోట మల్ల బాలయోగిని, సహచర పాత్రికేయులను సీఐ ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. భద్రాచలం పట్టణ ప్రముఖ సంఘ సేవకులు బూసి రెడ్డి శంకర్ రెడ్డి, గాదె మాధవరెడ్డి లు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధాన కర్తగా పాత్రికేయులు వ్యవహరిస్తూ ప్రజా అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నారని, వారి సేవ వెలకట్టలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి గౌరవ అధ్యక్షులు తోటమల్ల బాలయోగి, అధ్యక్షులు పూనెం ప్రదీప్ కుమార్, వస్కా ప్రసాద్, ట్రెజరర్ సురేష్, గౌరవ సలహాదారులు %ఎాచీ% నంద, సీనియర్ పాత్రికేయులు ఈశ్వర్, కమల్ రెడ్డి,గుమ్మడపు దుర్గాప్రసాద్, కాటా సత్యం , రేపాక సాయి అఖిల్, బండారుశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఎర్రుపాలెం సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రారంభోత్సవం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. ఎర్రుపాలెం లో రైతు వేదిక ను ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, అనంతరం జమలాపురం లో రైతు వేదిక ను, అనంతరం బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో రైతు వేదిక ను, బనిగండ్లపాడు గ్రామంలో రైతు వేదిక ను ప్రారంభోత్సవం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలు మంత్రి అజయ్ కి అందజేశారు. ముస్లింలకు స్మశాన వాటిక కోసం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇటీవల బనిగండ్లపాడు నుండి మైలవరం వెళ్ళు ప్రధాన రహదారిని గమనించ వలసినదిగా గ్రామ ప్రజలు చాలా రామకృష్ణ గ్రామ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి కోరారు. రోడ్డుకిరువైపులా సైడ్ డ్రైనేజ్ కావాలని వర్షం వస్తే ఆ నీరు ఇళ్లలోకి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, గ్రామ సర్పంచులు, సొసైటీ చైర్మన్ లు, మహిళా అధ్యక్షురాలు, ఉమా మహేశ్వరి టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మధిర మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య పనులను పర్యవేక్షించిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత



మధిర సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిట ఉదయానే మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య పనులను పరిశీలించేందుకు మెయిన్ రోడ్ నందు పర్యటించడం జరిగినది అదేవిధంగా డివైడర్ నందు మరియు రోడ్ సైడ్ నాటిన చెట్లను రక్షించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన వైయస్ఆర్సీపీ రాష్ట్ర నాయకుడు మారగోని జంగయ్య



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: వైయస్సార్ పార్టీ నాయకుడు జొన్నడ సహాదేవ్ ను పరామర్శించిన వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుమాదగోని జంగయ్య గౌడ్ మంచాల మండలం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ0 కొయ్యడ గ్రామానికి చెందిన వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకుడు జొన్నడ సహదేవ్ పదహారు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్ళు చచ్చు పడిపోయి విల్ చైర్ కె పరిమితం అయి ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న సహదేవ్ ను వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్య గౌడ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నాడు ఈ సందర్భంగా మాట్లాడుతూ జొన్నడ సహదేవ్ వైయస్సార్ వీర అభిమాని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ0 కొయ్యడ గ్రామం నుండి సైకిల్ యాత్ర చేసుకుంటు ఇడుపులపాయకు వెళ్లి వైయస్సార్ ఘాట్ ను దర్శించుకున్నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున కొయ్యడ నుండి ఎంపీటీసీ గా పోటీ చేసాడు సహదేవ్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గా పని చేసాడు అలాంటి వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్ళు చచ్చు పడి పోవటం చాలా బాధాకరం లక్షలు ఖర్చు పెట్టి కేరళ రాష్టంలో మూడు నెలలు ఆయుర్వేదిక్ వైద్యం చేయించు కున్నాడు కళ్ళకు కాస్తా చలనం వచ్చింది కానీ నడవలేడు సర్జరీ చేస్తే తప్పకుండా నడవ గలుగుతావు అని నిమ్స్ ఆస్పత్రి వైద్యులు టెస్టులు చేసి చెప్పటంతో ప్రసుతం సర్జరీ కి సంబంధించిన ట్రీట్ మెంట్ చేయించు కుంటున్నాడు సహదేవ్ కు సర్జరీ విజయవంతం అయ్యి మళ్ళీ మా అందరి మధ్యన తిరగలని మాతో కలిసి నడవాలని ఆ భగవంతుని మనసు పూర్తిగా కోరుకుంటున్న జొన్నడ సహదేవ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైయస్సార్ తెలంగాణ పార్టీ పెద్దల దృష్టికి తీసుకు వెళుతా అన్నారు వైయస్సార్ తెలంగాణ పార్టీ జొన్నడ సహదేవ్ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుంది అన్నారు .

## బిజెపి 100 కిమీ ప్రజా సంగ్రామ యాత్ర సంబురాలు



వికారాబాద్ బ్యూరో 06 సెప్టెంబర్ ప్రజాపాలన : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర 100 కి.మీ.పూర్తైన సందర్భంగా ఘనంగా సంబురాలు నిర్వహించారు. సోమవారం వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండల పరిధిలో 100 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు 100 కిలోల కేకు కట్ చేసి సంబురాలు నిర్వహించారు. బిజెపి యువ మోర్చా నాయకులు టపాసులు కాల్చి, బెలూన్లు ఎగురవేసి సంబరాలు మిన్నంటాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ 100 కేజీల కేక్ కట్ చేసి నాయకులు ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ చేపట్టిన ప్రజా సంగ్రామ పాద యాత్రను వికారాబాద్ ప్రజలు ఆశీర్వదించారని హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో కుటుంబ పాలనకు అంతమొందించే ఘడియ వచ్చిందన్నారు. అవినీతి, నియంతృత్వంతో హిట్లర్ మాదిరిగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రజా సంగ్రామ పాద యాత్ర లక్ష్యమని వివరించారు. 2023 లో బిజెపి అధికారంలోకి వచ్చాక పోలీసుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బిజెపికి పోలీసులకు మధ్య అపోహలు సృష్టించే ప్రయత్నం కేసిఆర్ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు.



## పద్మా రెడ్డిని బెదిరిస్తే నా కేంమొస్తుంది: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి సెప్టెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: పద్మా రెడ్డి అనే మహిళా నాయకురాలును నేను బెదిరించ లేదని అసభ్యంగా మాట్లాడలేదని, ఆమె భర్త చనిపోయిన బాధలోనో, కాంట్రాక్ట్ చేసిన బిల్లులు రాకనో, ఆర్థికంగా ఇబ్బందుల వల్లనో డిప్రెషన్ కు లోనై మాట్లాడుతుందే తప్ప ఆమెపట్ల నేను ఎప్పుడూ అగౌరవంగా మాట్లాడలేదని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మా రెడ్డి టిఆర్ఎస్ లో ఉంటూనే టిఆర్ఎస్ ఓటమికి ప్రయత్నాలు చేసిందని, ఆమె కొడుకు కృష్ణారెడ్డి టిఆర్ఎస్ పార్టీని బదనాం చేయడానికి అమెరికాలో ఉండి కూడా కాంగ్రెస్ పార్టీకి కోవర్టుగా ఉంటు, బీజేపీ వాళ్లకు సహాయం చేస్తాడని వారి తల్లి కొడుకుల ఉద్దేశం టిఆర్ఎస్ పార్టీని బద్నాం చేయడానికి ప్రయత్నం చేస్తారు తప్ప పార్టీకి ఎప్పుడు పాటు పడలేదని అన్నారు.ఎమ్మెల్యే పదవి తను పెట్టిన భిక్ష అని చెప్పుకుంటుంది కానీ ఆమె పెట్టిన బిక్ష కాదని ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్న నన్ను కెసిఆర్ గారు టికెట్ ఇచ్చి గెలిపిస్తే గెలిచాను అది కేసీఆర్ ఆర్.బి కానీ మరెవరిది కాదని ఆయన అన్నారు.తనకు కాంట్రాక్ట్ చేసిన పనులకు బిల్లులు ఇప్పించ చడానికి నేను, నా తో పాటు ఉన్న కౌన్సిలర్లు, చైర్మన్, ప్రభుత్వ అధికారులకు ఎన్నోసార్లు చెప్పానని ఆర్థికంగా ఆమెకు ఎన్నో సహాయ సహకారాలు కూడా అందించామని, అటువంటి నన్ను అసభ్యంగా మాట్లాడాడని అనడం ఆమె నైజానికి వదిలి పెడుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేతా శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ తెరాస నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్దే మన ముందున్న లక్ష్యం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి :ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సూచన మేరకు ఈరోజు ఉప్పరిగూడ, పోచారం,రాయిపోల్ గ్రామాల్లో లో గ్రామ టిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేష్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కేసీఆర్ , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి తో పాటు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కృషితో అనేక విధాలుగా అభివృద్ధి చెందుతుందని, అన్నారు రానున్న రోజులో. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ గ్రామాలలో మరింత బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ కమిటీ సభ్యులు, తెరాస పార్టీ శ్రేణులు, రాష్ట్ర సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి మరింత తీసుకెళ్లాలని కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగిందని, పార్టీ కార్యకర్తలే తెలంగాణ రాష్ట్ర సమితి బలం అని తెలిపారు. అనంతరం గ్రామ తెరాన పార్టీ నూతన కమిటీని ఎన్నికల పరిశీలకులు పిఎసిఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, ఓయూ ఉద్యమ నాయకులు మంద సురేష్, మాజీ సర్పంచ్ కొంగర బీరప్ప,చీమల జగన్నవ్ఞ, పొన్నాల జగదీష్ ముదిరాజ్,తదితరులు ఆయా గ్రామల కమిటీలకు ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉప్పరిగూడ నూతన కార్యవర్గం లో అధ్యక్షుడిగా నలొల్ల రమేష్, ఉపాధ్యక్షుడు మడుపు శ్రీశైలం, కార్యదర్శి బొడుసు వెంకటేష్ యాదవ్, పోచారం గ్రామ



అధ్యక్షులుగా గోరిగే రమేష్, ఉపాధ్యక్షులుగా బి.వినోద్ కుమార్ కార్యదర్శి దేవరకొండ మహేష్, రాయపోల్ అధ్యక్షులుగా డొంకని బాలు గౌడ్, ఉపాధ్యక్షుడు మంత్రి ఆంజనేయులు, కార్యదర్శి చింతల నవీన్ రెడ్డి తదితరులు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు అధ్యక్షులు మొద్దు అంజి రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, నాయకులు మంకాల దాస్, జి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్వి వి.వి జిల్లా నాయకులు నిట్టు జగదీశ్వర్, సర్పంచ్ బల్వంత్ రెడ్డి, ఎంపీటీసీ అచ్చన శ్రీశైలం, జ్యోతి భాస్కర్ రెడ్డి,ఉప సర్పంచ్లు భగీరథ సాగర్, బూడిద నరసింహారెడ్డి,ఆచన బాలరాజు, నర్సింహా, శేఖర్, గోపాల్, గొరిగే, కృష్ణ, ఆయా గ్రామాల్లో ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భట్వాన్ పల్లె తెరాస పార్టీ గ్రామ కమిటీ, అనుబంధ సంస్థల కమిటీల ఎన్నిక



బెల్లంపల్లి సెప్టెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మండల బట్వాన్ పల్లి తెరాస గ్రామ కమిటీ అనుబంధ సంఘాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల సమన్వయ కమిటీ నాయకులు తోంగల సత్యనారాయణ తెలిపారు. సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కెసిఆర్, రాష్ట పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆదేశాల మేరకు మరియు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచనల తో బట్వానపల్లి గ్రామంలో సోమవారం నాడు నూతన టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ మరియు ఇతర అనుబంధ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆయన తెలిపారు.బట్వానపల్లి గ్రామ పార్టీ కమిటీ నూతన అధ్యక్షుడిగా పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ముక్కెర స్వామి, కార్యదర్శిగా బోయినపల్లి మధుకర్, సంయుక్త కార్యదర్శిగా ముక్కెర శంకర్, కోశాధికారిగా గోనె శేఖర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ తోంగల సత్యనారాయణ, బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మోట పలుకుల రాజశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు సింగం గణేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్టెంకి వాసుదేవ్, కాసిపేట మాజీ జెడ్పిటిసి రౌతు సత్తయ్య, స్థానిక పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత... అడ్డుకున్న స్థానికులు



బెల్లంపల్లి సెప్టెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం పలు జిల్లాల్లో టి ఎస్ ఎస్ ఐ పాస్ ద్వారా పర్మిషన్ లేకుండా ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని తీసుకున్న నిర్ణయం మేరకు గత వారం రోజల క్రితం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఏరియా లో టాస్క్ ఫోర్స్ టీం కూల్చివేత లకు శ్రీకారం చుట్టగా స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు అడ్డుకొని ఆపడంతో అధికారులు వెనుతిరిగి రావడం జరిగింది.గత రెండు రోజుల క్రితం అమెరికాలో ఉంటున్న తోడే కృష్ణారెడ్డి అనే ఇంజనీర్ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కు ట్విట్టర్ ద్వారా కూల్చివేతలనీ అడ్డుకున్న బెల్లంపల్లి పట్టణ ప్రజాప్రతినిధులు అంటూ వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలతో పాటు ఫిర్యాదు చేయగా ఆగిపోయిన కూల్చివేతల కార్యక్రమం కెటిఆర్ ఉత్తర్వులతో సోమవారం నాడు మళ్ళీ మొదలైంది.బెల్లంపల్లి పట్టణం లోని 170 పిపి ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించుకున్న నిర్మాణాలను కూల్చి వేయాలంటూ కొందరు కోర్టులకు వెళ్లగా కోర్టులు కూడా అక్రమ నిర్మాణాలను ఆపాలంటూ ఇచ్చిన ఉత్తర్వులను స్థానిక అధికారులు అమలు చేయకపోవడంతో అక్రమార్కులు అక్రమ నిర్మాణాలు చేపట్టడం అగ్నికి ఆజ్యం పోసినట్లు గా మారింది.కృష్ణా రెడ్డి ఫిర్యాదు మేరకు మున్సిపల్ శాఖ మంత్రి ప్రత్యేక ఉత్తర్వులు పంపించి బేషరతుగా అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సోమవారం నాడు పట్టణంలోని ఏరియా హాస్పిటల్ ముందుగల టకారియా నగర్ లో నిర్మించిన సిసి బిల్డింగును కూల్చివేయడానికి స్థానిక టాస్కోఫర్స్ సిబ్బంది జెసిబి తో రాగా స్థానికులు అడ్డు తగిలి అడ్డుకున్న పోలీసుల సహాయంతో కూల్చివేతను కొనసాగించారు.11 పిల్లలతో నిర్మించిన సి సి బిల్లింగ్ లో రెండు పిల్లర్లను ఇటుక గోడలను ను కూల్చివేయగా మిగతా 9 పిల్లర్లు అలాగే ఉండిపోయాయి, కూల్చివేత అయిపోయిందని నిర్ణయించుకున్న అధికారులు అక్కడి నుండి వెళ్ళి పోవడం పలు విమర్శలకు తావిస్తోంది అధికారులు చిత్తశుద్ధితో ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయడం లేదని ఏదో కూల్చి నాము అంటే కూల్చినాం అన్నట్లు గా మొక్కుబడిగా కూల్చి పై అధికారులకు ఫోటోలు చూపిస్తున్నారే తప్ప ఈ కూల్చివేతలు తూతూ మంత్రంగానే నడుస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఏది ఏమైనా ఈ అక్రమ నిర్మాణాల కూల్చివేతల కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మెడకు ఉచ్చుగా తయారైంది, కూల్చివేతలు వద్దంటే ప్రభుత్వంతో ఇబ్బంది, కూల్చివేయమంటే అంటే ప్రజలతో ఇబ్బంది, ఇప్పటికే ఒక మహిళా నాయకురాలును ఫోన్లో తిట్టాడని విమర్శలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే ఏ విధమైన చర్యలకు పూనుకుంటాడో పట్టణ ప్రజలు వేచి చూడాల్సిందే.

## బడుల్లో పూర్తి స్థాయి టీచర్లను నియమించాలి

మహాదేవపూర్(ప్రజాపాలన ప్రథినిధి)06 సెప్టెంబర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో టీచర్ లను నియమించాలని మహదేవపూర్ మండల బీజేపీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ డిమాండ్ చేసారు. సోమవారం ఈ మేరకు ఎంఈవోకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సూరం మహేష్ మాట్లాడుతూ పలిమెల మండలానికి మహదేవపూర్ మండలం నుండి టీచర్లను డిప్యుటేషన్ పై పంపారని ఆరోపించారు. మండలంలోని సూరారం పాఠశాలలోని టీచర్లను పలిమెల మండలంలోని పలు స్కూళ్లలోకి డిప్యూటేషన్ పై పంపారని దీనితో ఇక్కడి పాఠశాలలలో టిచర్ల సంఖ్య తగ్గి విద్యార్థుల చదువు కుంటుపడుతుందని ఆవేదన చెందారు. టీచర్స్ లేని స్కూల్ లలో అవసరమైతే వీవీ లను నియమించాలని ఇలా ఒక దగ్గరి టీచర్లను ఇంకో చోటికి మారిస్తే ఎలా అని ప్రశ్నించారు. కనీసం వీవీలను నియమించి మంచి విద్యను అందజేయలేని పరిస్థితిలో తెలంగాణా ప్రభుత్వం ఉన్నదని ఎద్దేవా చేసారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో పేదోడికీ అన్ని దూరం చేస్తూ మల్లీ గడీలపాలనకు కేసీఆర్ ప్రభుత్వం తెరలేపుతున్నదని దుయ్యబట్టారు. కనీసం ప్రయివెట్ టీచర్లకు 2 వేలు కూడా ఇవ్వలేని వారు దలితులకు 10లక్షలు ఇస్తామనడం హాస్యాస్పదమని అన్నారు. ప్రయివేట్ టీచర్ల జీవన బృతిలాగే దలితబందు హుజురాబాద్ ఎన్నిక తరువాత ఆగిపోనున్నదని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మారుమూల గిరిజన ప్రాంతాలైన మహదేవపూర్ , పలిమెల మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలో పర్మినెంట్ టీచర్ లను నియమించి గిరిజనులపై ఉన్న చిత్తశుద్దిని నిరూపించుకోవాలని అన్నారు. టీచర్ల డిప్యూటేషన్ వ్యవహారంపై కలెక్టర్ వు కలుగజేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితోపాటు మంతెన రాజేందర్ ఉన్నారు.



## ఘనంగా కామ్రేడ్ సుర్వి బిక్షపతి వర్ధంతి సభ

ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో శనివారం సర్వి బిక్షపతి ప్రథమ వర్ధంతి సభ సిపిఎం పార్టీ గ్రామ కన్వీనర్ కోడూరి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ బహిరంగ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరయ్యారు. వర్ధంతి సభను ఉద్దేశించి మాట్లాడుతూ పేద ప్రజల కోసం బిక్షపతి ఎంతో సేవ చేశారని సభకు వచ్చిన ప్రజలను చూస్తే అర్థం అవుతుందన్నారు . బహిరంగసభలో కామ్రేడ్ బిక్షపతి పెత్తుల్లా గ్రామంలో పేద ప్రజల కోసం అనేక త్యాగాలు చేసి ఇళ్ల స్థలాలు, పేదలకు కోసం భూములు పంచాలని, కూలీ రేట్లు పెంచాలని, జిత గాళ్లకు జీతాలు పెంచాలని, పేదల స్మశాన వాటిక కోసం, పేదలకు రేషన్ కార్డుల కోసం పింఛన్ల కోసం అనేక ధర్నాలు కూడా చేయడం జరిగిందని సర్వి బిక్షపతి సేవలను వేనోళ్ల కొనియాడారు .అదేవిధంగా కేంద్రంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు రైతు వ్యతిరేక చట్టాలు చేయడం జరిగిందన్నారు. నిత్యావసర వస్తువులు గ్యాస్ సిలిండర్, ధరలు తగ్గాలన్న బిజెపి ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దింపాలని జాన్ వెస్లీ కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు కాని అనేక హామీలు ఇస్తూ ఎంత మంది దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని దళితులకు పంగనామాలు పెట్టి ఇప్పుడు దళిత బంధు అనే పేరుతో దళిత ఓట్ల కోసం రోజుకో అబద్ధం ఆడుతున్నాడని ఇటువంటి ముఖ్యమంత్రిని వెంటనే గద్దె దింపాలని జాన్ వెస్లీ కోరారు. ఈ వర్ధంతి సభకు జిల్లా కార్యదర్శి రామ్ చందర్, జిల్లా కోర్ కమిటీ సభ్యులు సామేలు, సిపిఎం మండల కార్యదర్శి జంగయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జగదీశ్, సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు దయ్యాల గణేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల కిషన్, మండల కమిటీ సభ్యులు వై రవీందర్, సిపిఎం గ్రామ కమిటీ సభ్యులు బోడ రమేష్, దయ్యాల భాస్కర్, బండి గణేష్, వార్డు మెంబర్లు ఆదరణ శోభ, బోడ ఊర్మిళ, సోషల్ మీడియా కన్వీనర్ అచ్చన శివ, దయ్యాల గణేష్, పంబలి ప్రభు, అదార్ల ప్రభాకర్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ కాలనీలో పూర్తిస్థాయిలో కరోనా నివారణ: కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి




శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ లో కరోనా నివారణకు వ్యాక్సిన్ టీకాలు 100 శాతం పూర్తి అయిన సందర్భంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జిహెచ్ఎంసి సిబ్బంది వారిద్వారా కాలనీ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎటువంటి నివారణ టీకాలు నేతాజీ నగర్ కాలనీ పార్క్ కాలనీ ప్రజలు అందరూ 100% వ్యాక్సిన్ వేసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి అని ప్రజలకు కోరారు భేరీ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ నేతాజీ నగర్ లో ప్రజలందరూ కూడా కరోనా నివారణ వ్యాక్సిన్ నివారణ కోసం కాలనీ అసోసియేషన్ ఎంతో కృషి చేసింది అన్నారు ఇంటికెళ్ళి ప్రతి ఒక్కరు వేసుకోవాలనే అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ విధంగా చుట్టుపక్కల ఉన్న సభ్యులు కాలనీ సభ్యులు ప్రజలందరూ కూడా తప్పకుండా కరోనా నివారణ వ్యాక్సిన్ టీకాలు వేయించుకోవాలని కోరారు ప్రభుత్వం ప్రైమరీ హాస్పిటల్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచితంగా కరోనా నివారణ వ్యాక్సిన్ టీకాలు వేయబడును కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు గుల్మొహర్ పార్క్ కాలనీ అధ్యక్షులు కాసీం ప్రధాన కార్యదర్శి నిరంజన్ రెడ్డి ఉపాధ్యక్షులు మోహన్ రావు జై రాజ్ సింగ్ వెంకట్ రెడ్డి గుంటూర్ పార్క్ లో 100% చేసుకున్నందుకు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు రాయుడు, ఎండి కమర్ పాషా, ప్రభాకర్ చారి, టీ కుమార్ ముదిరాజ్, రమేష్ గుప్తా, పంతం వెంకటేష్, అనంతయ్య, జిహెచ్ఎంసి సిబ్బంది, సూపర్వైజర్ భరత్ రెడ్డి, రాజేష్ యాదవ్, ఎలెన్ దర్, అంబదాస్, శంకర్ నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాల కోసం విద్యార్థుల ఎంపిక

### .. జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి జనార్ధన్

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రజాపాలన : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 3 ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాలల కోసం ఈ నెల 7న జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి జనార్ధన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 అంశాలలో ప్రతిభా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఎత్తు, బరువు ప్రామాణికంగా పరిగణిస్తారని, ఇందులో అర్హత పొందిన వారిని 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టాట్, స్టాండింగ్ జంప్, మెడిసిన్ త్రోబాల్, 6-10 మీటర్ల షటిల్స్, ఫ్లెక్సిబిలిటీ, వర్టికల్ జంప్, 800 మీటర్ల పరుగు పందెం క్రీడా అంశాలలో ప్రతిభను పరీక్షిస్తారని, గిరిజనులై ఉండి 2021-22 విద్యా సంవత్సరంలో 5, 6 తరగతులు చదువుతున్న వారు అర్హులని తెలిపారు. క్రీడా పాఠశాలల ఎంపికకు వచ్చే విద్యార్థులు వారి పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి బోనోఫైడ్ ధృవపత్రంతో పాటు బయోడేటా, 4 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలని. ఎంపికైన వారికి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మంచి నైపుణ్యం కనబర్చిన బాలికలను ఆసిఫాబాద్ పట్టణంలోని ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాలకు, బాలురనఖు ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, జాతర్లలో గల బాలుర క్రీడా పాఠశాలలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశం కోరేవారు 9-11 సం?ల వయస్సు (01-09-2010 నుండి 31-08-20212 మధ్య జన్మించి ఉ ండాలి), 6వ తరగతిలో ప్రవేశం కోరేవారు 10-12 సం?ల వయస్సు (01-09-2009 నుండి 31-08-20211 మధ్య జన్మించి ఉండాలి) కలిగి ఉండాలని, జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి పోటీలు ఉ ంటాయని, బాలికలకు ఆసిఫాబాద్ పట్టణంలోని ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాల మైదానంలో, బాలురకు ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్లోని కె.బి. కాంప్లెక్స్ చివరి పోటీలు ఉంటాయని, ప్రతి ఒక్కరు కొవిడ్ నిబంధనలు పాటిస్తూ హాజరు కావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పాదయాత్రకు వసతి ఏర్పాట్ల గురించి చర్చించుట



బాలాపూర్: సెప్టెంబరు 06, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రథసారథి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర ఇప్పటికి వంద కిలోమీటర్లు పూర్తయిన సందర్భంలో సెప్టెంబర్ ఆరో తారీకునుంచి 13 తారీకు వరకు ప్రజా సంగ్రామ మహా పాదయాత్రకు వసతి ఏర్పాట్ల గురించి చర్చిస్తున్న వసతి కమిటీ సభ్యులు కొత్త అశోక్ గౌడ్, మీర్ పేట్ కార్పొరేటర్ మోదల్ బాలకృష్ణ కిరణ్ , గాజుల మధు, అబ్బోజు శ్రీనివాస్, సాయి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వినాయక చవితికి 'ఖిలాడి' మ్యూజిక్ ఫెస్ట్..!




మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "ఖిలాడి". 'రాక్షసుడు' ఫేమ్ రమేష్ వర్మ దర్శకత్వంలో ఈ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ తెరకెక్కుతోంది. రవితేజ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌధరి - డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. 'క్రాక్' వంటి బ్లాక్ బస్టర్ మాస్ రాజా నుంచి వస్తున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఫస్ట్ లుక్ - ఫస్ట్ గ్లిమ్స్ - టీజర్ విశేష స్పందన తెచ్చుకున్నాయి. ఈ క్రమంలో వినాయక చవితి సందర్భంగా మ్యూజిక్ ఫెస్టివల్ స్టార్ట్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.'ఖిలాడి' చిత్రం నుంచి 'ఇష్టం' అనే ఫస్ట్ సింగిల్ ని సెప్టెంబర్ 10న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా హీరోయిన్ తో కలిసి స్టెప్పులేస్తున్న రవితేజ పోస్టర్ ని వదిలారు. హీరోహీరోయిన్ల మధ్య సాగే ఈ రొమాంటిక్ సాంగ్ ప్రోమోని ఇటీవల విడుదల చేయగా.. మంచి స్పందన తెచ్చుకుంది. ఈ క్రమంలో మరో నాలుగు రోజుల్లో ఫుల్ సాంగ్ ని రిలీజ్ చేయనున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ ఈ సాంగ్ కు ట్యూన్ కంపోజ్ చేశారు. దేవిశ్రీ తమ్ముడు సాగర్ డైలాగ్స్ రాస్తున్నారు. సుజిత్ వాసుదేవ్ మరియు జి.కె. విష్ణు ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.సౌత్ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ ఫైట్ మాస్టర్లు రామ్-లక్ష్మణ్ మరియు అన్బు-అరివు మాస్టర్స్ 'ఖిలాడి' చిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఇందులో యాక్షన్ కింగ్ అర్జున్ - అనసూయ - ముఖేష్ రుషి - వెన్నెల కిషోర్ - రావు రమేష్ - మురళీ శర్మ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. పెన్ స్టూడియోస్ జయంతీలాల్ గడ సమర్పణలో హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సత్యనారాయణ కోనేరు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## సంపత్ నంది స్క్రీన్ ప్లే పై మెగా ప్రశంస



మెగాస్టార్ చిరంజీవి అంతటి వారు ఒక యువదర్శకుడి స్క్రీన్ ప్లేని మెచ్చారంటే ఎంతో విషయం ఉంటే కానీ సాధ్యం కానిది. కానీ యువదర్శకుడు సంపత్ నంది స్క్రీన్ ప్లేపై మెగాస్టార్ స్వయంగా ప్రశంసలు కురిపించారు. సంపత్ ఇంతకుముందు చరణ్ హీరోగా రచ్చ లాంటి విజయవంతమైన మాస్ ఎంటర్ టైనర్ ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రం స్క్రీన్ ప్లే మెగాస్టార్ ని మెప్పించింది.బహుశా అందుకే ఇప్పుడు సంపత్ తెరకెక్కించిన సీటీమార్ విజయం సాధించాలని ధీవిస్తూ అతడి స్క్రీన్ ప్లేని ప్రశంసించారు.సీతిమార్ ట్రైలర్ చూసిన తర్వాత ఆకట్టుకుందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. సీటీమార్ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. చిరంజీవి మాట్లాడుతూ నేను ఇప్పుడే సీటీమార్ ట్రైలర్ చూశాను. ఇది ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ క్రీడ కబడ్డీ నేపథ్యంలో బావుంది. నాకు చాలా కాలంగా సంపత్ నంది తెలుసు. అతను కథనంలో మంచి పనిమంతుడు. ఈ సినిమాలో గోపీచంద్- తమన్నా కీలక పాత్రలు పోషించారు. సినిమా కోసం కొత్త అమ్మాయిల సమూహానికి కబడ్డీలో శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా టోక్యో ఒలింపిక్స్ లో మన తెలుగమ్మాయిలు గెలిచిన సమయంలో అలాంటి కథలతో కూడిన సినిమాలు చాలా అవసరం. నేను ఇటీవల ఒలింపిక్ విజేత పివి సింధును సత్కరించాను. మహిళల విజయం పట్ల భారతదేశం గర్వపడుతుంది. మహిళలు కబడ్డీ ఆడితే ఎలా ఉంటుందనేది సీటీమార్. చివరకు వారు ఎదుర్కొంటున్న అడ్డంకులు .. అవమానాలు ఎలాంటివో సినిమాలో చూడాలి. ఇలాంటి సినిమాలు వచ్చి అందరినీ చైతన్యపరచాలి. సంపత్ కి చిత్ర బృందానికి శుభాకాంక్షలు అని తెలిపారు.కబడ్డీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సంపత్ నంది దర్శకత్వం వహించారు. జ్వాలారెడ్డి అనే ఎనర్జిటిక్ గాళ్ పాత్రలో తమన్నా నటిస్తుండగా.. దిగంగన సూర్యవంశీ రిపోర్టర్ పాత్రను పోషిస్తుంది. మణిశర్మ సంగీతం అందించారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ సంస్థ నిర్మించింది. ఇది సెకండ్ వేవ్ ముందు రిలీజ్ కావాల్సి ఉన్నా వాయిదా పడింది. ఈనెల 10 న విడుదల కానుంది.

## పోకిరి ఇలియానాలా మహేష్ తో జూ.ఇలియానా..!



సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా 28వ చిత్రానికి త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. అతడు, ఖలేజా తర్వాత ముచ్చటగా హ్యాట్రిక్ కోసం మూడవసారి చేతులు కలిపారు. మహేష్ సక్సెస్ స్పీడ్... త్రివిక్రమ్ ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ రికార్డుల నడుమ ఈ కాంబినేషన్ పై భారీ అంచనాలే నెలకొన్నాయి. ప్రస్తుతం త్రివిక్రమ్ నటీనటులు..సాంకేతిక నిపుణుల ఎంపికలో తలమునకలై ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మహేష్ సరసన మెయిన్ లీడ్ కి పూజా హెగ్డేని ఎంపిక చేసారు. ఈ నేపథ్యంలో ఇందులో మరో హీరోయిన్ గా నభా నటేష్ ని కూడా ఫైనల్ చేసినట్లు ప్రచారం సాగుతోంది.అదే నిజమైతే నభా కెరీర్ టర్న్ తీసుకోవడం ఖాయం. అగ్ర హీరోల సరసన ఛాన్స్ కోసం నభా ఎప్పటి నుంచో వెయిట్ చేస్తోంది. డిస్కోరాజా చిత్రంలో మాస్ రాజా రవితేజ సరసన నటించినా ఆ సినిమా వైఫల్యం వల్ల నభా ఆ తర్వాత తడబాటుతో నెట్టుకురాలేకపోయింది. పైగా ఇప్పటివరకూ మీడియం హీరోల సరసనే కొన్ని సినిమాలు చేసింది. ట్యాలెంట్ డె గాళ్ అయినా పూరి జగన్నాథ్ సైతం ఇస్మార్ట్ శంకర్ లో కొంత వరకే పరిమితం చేసారు. దీంతో అమ్మడు తనలో సిసలైన నటిని బయటకు తీసే ఫుల్ లెంగ్త్ స్కోప్ తనకు దక్కలేదు. మరి త్రివిక్రమ్ అయినా సెకెండ్ లీడ్ లో నటనకు ఆస్కారం ఉన్న పాత్ర ఇస్తారేమో చూడాలి.ప్రస్తుతం నభా నటేష్ యూత్ స్టార్ నితిన్ సరసన మాస్ట్రోలో నటిస్తోంది. ఇందులోనూ సెకెండ్ లీడ్ తరహాలోనే కనిపించనుంది. మెయిన్ గా విలన్ షేడ్ ఉన్న పాత్రలో తమన్నా నటిస్తోంది. ఆ రకంగా నభా నటేష్ ఇప్పటివరకూ సెకెండ్ లీడ్ లకే పరిమితమైంది. కనీసం ఇప్పటికి అయినా మాయావి చిత్రంలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కనిపిస్తుందేమో చూడాలి. మహేష్ తో కలిసి నటించడం కాబట్టి ఫోకస్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.

మహేష్ సరసన జాన్వీ అనుకుంటే..!


ప్రతిసారీ రొటీన్ హీరోయిన్లతో మహేష్ విసిగివేసారిపోయారని కథనాలొచ్చాయి. అయితే పూజా హెగ్డే లేదంటే కియరా అద్వాణీ కుదరకపోతే రష్మిక మందన పేర్లు మాత్రమే వినిపిస్తున్నాయి. ఆ ముగ్గురూ ఇప్పటికే మహేష్ సరసన కథానాయికలుగా నటించేశారు.కొరటాల దర్శకత్వంలో భరత్ అనే నేను చిత్రంలో కియరా నటించగా.. పైడిపల్లి దర్శకత్వంలో మహర్షి చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించింది. సరిలేరు నీకెవ్వరు చిత్రంలో రష్మిక కథానాయిక. మహేష్ ఆ ముగ్గురితో ఇప్పటికే రొమాన్స్ చేసేశారు కాబట్టి ఇప్పుడు త్రివిక్రమ్ తో సినిమా కోసం మరో కొత్త కథానాయికను తీసుకోవాలనుకున్నారు.ఆ క్రమంలోనే జాన్వీ కపూర్ ను తెలుగు తెరకు పరిచయం చేయాలని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ ప్రయత్నాల్లో ఉందని కథనాలొచ్చాయి. జాన్వీ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేస్తే వెంటనే లాంచ్ చేయడమేనని కూడా అన్నారు. మహేష్ లాంటి అగ్ర హీరో సరసన అవకాశాన్ని బోనీకపూర్ కూడా ఎంకరేజ్ చేసేందుకు ఆస్కారం లేకపోలేదని ప్రచారమైంది. కానీ త్రివిక్రమ్ మాత్రం బుట్ట బొమ్మ పూజా హెగ్డే వైపు చూసారు. కియరా ఇతర భారీ చిత్రాలతో బిజీ అవ్వడం.. జాన్వీ కపూర్ బిజీ షెడ్యూల్స్ వగైరా కారణాలతో పూజానే ఫైనల్ చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలాంటి క్రేజీ చిత్రంలో మరో నాయికగా నభాని ఎంపిక చేయడం ఆసక్తిని పెంచుతోంది. నభా నటేష్ ని ఇప్పటికే జూనియర్ ఇలియానా అంటూ అభిమానులు పొగిడేస్తున్నారు. పోకిరిలో మహేష్ సరసన నటించిన ఇలియానా తీరుగా.. ఏదైనా మ్యాజిక్ చేస్తుందేమో చూడాలి.

## మళ్ళీ మారేడుమిల్లి కి పుష్పరాజ్..!



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ డ్రామా "పుష్ప". శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ సినిమా రూపొందుతోంది. తూర్పు గోదావరి జిల్లాలోని మారేడుమిల్లి అభయారణ్యంలో సినిమాలోని ఎక్కువ భాగం షూటింగ్ జరిగింది. ఈ క్రమంలో 'పుష్ప'టీమ్ మరోసారి మారేడుమిల్లి కి వెళ్ళింది. ఇటీవల పూర్తైన హైదరాబాద్ షెడ్యూల్ లో హీరో విలన్ల మధ్య కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇప్పుడు ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో తీయాల్సిన యాక్షన్ సీన్స్ కోసం మళ్ళీ అక్కడికే వెళ్లారని తెలుస్తోంది.పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'పుష్ప' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేస్తున్నారు. ఫస్ట్ పార్ట్ ని 'పుష్ప: ది రైజ్' పేరుతో క్రిస్మస్ సీజన్ లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే మెజారిటీ భాగం షూటింగ్ కంప్లీట్ చేసిన చిత్ర బృందం.. సెప్టెంబర్ చివరి నాటికి టాకీ మొత్తాన్ని పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. మారేడుమిల్లి షెడ్యూల్ తర్వాత హైదరాబాద్ లో జరిగే మరో షెడ్యూల్ తో చిత్రీకరణ పూర్తవుతుందని సమాచారం.'పుష్ప' చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తుండగా.. మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ విలన్ గా కనిపించనున్నారు. ప్రకాష్ రాజ్ - జగపతిబాబు - ధనుంజయ్ - అజయ్ - సునీల్ - అనసూయ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. మిరోస్లా కుబా బ్రోజెక్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ఆంటోనీ రూబెన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైనింగ్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన హీరో విలన్ల ఫస్ట్ లుక్స్ - టీజర్ - 'దాక్కో దాక్కో మేక' సాంగ్ విశేష స్పందన తెచ్చుకున్నాయి. లారీ డ్రైవర్ పుష్పరాజ్ గా ఊర మాస్ లుక్ లో బన్నీ అలరించనున్నారు. ఐపీఎస్ భన్వర్ సింగ్ షెకావత్ గా ఫహాద్ ఫాజిల్ నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ - ముత్యంశెట్టి మీడియా బ్యానర్స్ పై నవీన్ ఎర్నేని - వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.


## క్రిష్ తర్వాత ఇన్నాళ్లకి మరో సూపర్ హీరో పుట్టుకొచ్చాడా?




ప్రాంతీయ భాషల్లో సూపర్ హీరో సినిమాలేవీ లేవు. సూపర్ హీరో సినిమా అంటే భారతదేశంలో ఇప్పటివరకూ క్రిష్ ఫ్రాంఛైజీ మాత్రమే. హృతిక్ ని మాత్రమే సూపర్ హీరోగా చూస్తారు. కానీ ఇప్పుడు మలయాళంలో సూపర్ హీరో పుట్టుకు రావడం ఉత్కంఠను పెంచుతోంది. మిన్నల్ మురళి- టోవినో థామస్ నేతృత్వంలోని మలయాళ సూపర్ హీరో సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. ప్రపంచంలోని అతి పెద్ద సబ్స్క్రిప్షన్ ఆధారిత వీడియో స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ ఈ భారతీయ సూపర్ హీరో మూవీని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఇది నెట్ ఫ్లిక్స్ లో త్వరలోనే రిలీజవుతుందని వెల్లడించారు.మిన్నల్ మురళి అనేది ఈ సినిమా టైటిల్. ఒక సాధారణ వ్యక్తి (థామస్) మెరుపుల తాకిడికి గురై సూపర్ హీరోగా మారతాడు. ఫస్ట్ లుక్ చూడగానే.. ఇది షాజమ్ని గుర్తు చేస్తుంది. కానీ భారతీయ వెర్షన్ సూపర్ హీరో అంటూ ప్రచారం సాగుతోంది. మిన్నల్ మురళి లోగో కూడా %ణజ% కామిక్స్ సూపర్ హీరోల నుండి ప్రేరణ పొందడం ఆసక్తికరం.

ముడుచుకున్న ధోతి .. ఎర్రని కండువా అతని ముఖాన్ని కవర్ చేస్తూ ఆసక్తిని పెంచింది. బహుశా సూపర్ హీరోని కొంతవరకూ దాచే ప్రయత్నమే ఇది. ఆసక్తికరంగా ఆ ధోతీనే బిగుతుగా ఉండే సూపర్ హీరో కాస్ట్యూమ్ గా రూపాంతరం చెందుతోంది. నీలం - ఎరుపు రంగులతో ఆధిపత్యం చెలాయిస్తుంది. ఎరుపు ముసుగు చూస్తుంటే.. కోవిడ్ మాస్క్ లాగా అనిపిస్తుంది. మిన్నల్ మురళికి అతీంద్రియ శక్తి ఉ ంది తప్ప అతడి శక్తులు ఏ స్థాయిలో ఉపయోగిస్తాడు? అన్నదానిపై వివరం లేదు.

నేను మొదటి నుండి మిన్నల్ మురళి పాత్ర కోసం శ్రద్ధ వహించాను అని థామస్ తెలిపారు. నా డైరెక్టర్ బాసిల్ జోసెఫ్ తో ప్రతిదీ చర్చించాను. సాధ్యమైనంత ఉత్తమమైన ఫలితాన్ని అందించడానికి ప్రయత్నించాం. మిన్నల్ మురళిని రూపొందించడంలో మేం అపారమైన పని చేసాం. నేను చాలా నేర్చుకున్నాను. ఈ వింత సమయాల్లో నెట్ ఫ్లిక్స్ ద్వారా ప్రజలు తమ ఇండ్ల నుంచే వీక్షించే సౌలభ్యం కలిగినందుకు అందరూ అభినందిస్తున్నందుకు నేను కృతజ్ఞుడను. సినిమా చూసే ప్రతిఒక్కరూ మిన్నల్ మురళిని ఇష్టపడతారని ఆశిస్తున్నాను.. అన్నారు.థామస్ తో పాటు మిన్నల్ మురళి చిత్రంలో గురు సోమసుందరం (ఆరణ్య కాండం).. హరిశ్రీ అశోకన్ (ఊమపెన్నిను ఉరియాదప్పయ్యన్) .. అజు వర్గీస్ (వెల్లిమూంగ) కూడా నటించారు. జోసెఫ్ (గోధా) అరుణ్ అనిరుధన్ (పాదయోత్తం) - సోఫియా పాల్ నిర్మాతలు.ప్రజలు భావోద్వేగానికి గురయ్యేంతగా సంబంధం కలిగి ఉండే కనెక్ట్ అయ్యే ఒక సూపర్ హీరోని సృష్టించాలనుకున్నామని జోసెఫ్ సిద్ధం తాజా ప్రకటనలో తెలిపారు. ఒక సూపర్ హీరో సినిమా బలమైన కథనాన్ని కలిగి ఉండటంపై దృష్టి పెట్టాం. నేను విడుదల కోసం ఎదురు చూస్తున్నాను. ఇది మొత్తం టీమ్ కి ఒక డ్రీమ్ ప్రాజెక్ట్. సినిమా నెట్ఫ్లిక్స్లో విడుదలవుతున్నందుకు సంతోషంగా ఉంది.. అని నిర్మాత అన్నారు.స్థానిక సూపర్ హీరో: మిన్నల్ మురళి సిరీస్ గా మారేందుకు ఉత్తమ నటులు సాంకేతిక నిపుణుల బృందాన్ని తీసుకువచ్చాము. ఈ సూపర్ హీరో చిత్రం భాషా భేధాన్ని అధిగమిస్తుంది. ప్రధానంగా ఇది భావోద్వేగాలు ఉన్న మనిషి కథ. మిన్నల్ మురళి గురించి గర్వపడుతున్నాను. నెట్ ఫ్లిక్స్ తదుపరి మలయాళ చిత్రానికి చేతులు కలపడానికి మాకు అవకాశం లభించినందుకు సంతోషంగా ఉంది. మిన్నల్ మురళి ప్రారంభం మాత్రమే. మేము ఇప్పుడే ప్రారంభిస్తున్నాము.. అని నిర్మాత పాల్ అన్నారు. క్రిష్ ఫ్రాంఛైజీ తర్వాత సౌత్ సూపర్ హీరో ఎలాంటి ఆదరణ దక్కించుకుంటాడో వేచి చూడాలి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989